PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 118 | విజయవాడ, శనివారం 29 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 29 November 2025 | Rs

కొబ్బరి ధర నేలచూపులు

- కనిష్టంగా రూ.4 వేల నుంచి గరిష్టంగా రూ.7 వేల వరకూ పతనం
- ఉత్తరాదికి తగ్గిన ఎగుమతులు

3

ఆంధ్ర ఖాతాలో మరో విజయం

- ఒడిషాపై 66 పరుగుల తేడాతో గెలుపు
- ఉప్పల్‌లో టి20 మ్యాచ్‌లకు ఎంట్రీ ఫ్రీ
- సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ

8

అమరావతిలో బ్యాంక్ స్ట్రీట్

- 15 బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు శంకుస్థాపన
- రుణాలే కాదు ఆర్థిక ప్రయోజనాలపైనా దృష్టి
- బ్యాంకర్లకు నిర్మలా సీతారామన్ సూచన
- రాష్ట్రానికి మరింత చేయూతనివ్వండి : చంద్రబాబు

బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు శంకుస్థాపన చేస్తున్న నిర్మలా సీతారామన్, చిత్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాజధాని అమరావతి నగరంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. 15 బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు శుక్రవారం నాడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు ఆయా సంస్థల అధిపతులు స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరుకావడం విశేషం. దీంతో ముంబైలో ఉండాల్సిన ఆర్థిక యంత్రాంగం అంతా అమరావతిలోనే కనిపించింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి అవసరమైన సాయం అందించేందుకు ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ బ్యాంకులు కేవలం రుణాలను ఇవ్వడానికే పరిమితం కాకుండా అందరికీ ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కూడా ప్రయత్నించాలని సూచించారు. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న అమరావతి నగరానికి ఆర్థికంగా కూడా భరోసా ఉండాలని, అందుకే ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఇక్కడకు వస్తున్నాయని అన్నారు. రాజధాని నిర్మాణానికి రైతులు ఎన్నో త్యాగాలు చేశారని, వారికి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందన్నారు. ఆర్థిక జిల్లా హైదరాబాద్‌లో చంద్రబాబు హయాంలోనే ఏర్పాటైందని, ఇప్పుడు బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు అమరావతిలో ఆయన హయాంలోనే వస్తుండడం అభినందించదగ్గ విషయమని వ్యాఖ్యానించారు. అంతకు ముందు రాష్ట్రంలో ఉద్యానవన హబ్‌కు సాయం అందించాలని చంద్రబాబు చేసిన సూచనను నిర్మలా సీతారామన్ ప్రస్తావిస్తూ రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లో ఉద్యానవన పంటల అభివృద్ధి, మార్కెటింగ్‌కు బ్యాంకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ పరిశ్రమల స్థాపనకు కూడా ప్రోత్సహించాలని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బ్యాంకులు పనిచేయాలని నిర్దేశించారు. క్యాంటమ్ వాలీ, ఎఐ ప్రాజెక్టుల కోసం జిల్లాకో ఎఐ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఏడాదిలో రాష్ట్రం ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరంగా మారుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

శంకుస్థాపన చేసిన బ్యాంకులివే..

బ్యాంకు	వ్యయం (రూ.కోట్లలో)
స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా	300
కెనరాబ్యాంక్	50
బ్యాంక్ ఆఫ్ బరోడా	60
ఐడిబిఐ	50
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు	4
ఇండియన్ బ్యాంకు	40
యూనియన్ బ్యాంకు	50
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	40
పంజాబ్‌నేషనల్ బ్యాంకు	15
బ్యాంక్ ఆఫ్ ఇండియా	40
ఎపి గ్రామీణబ్యాంకు	256
ఆప్కాబ్	200
నబార్డ్	90
ఎల్ఐసి	22
న్యూ ఇండియా ఇన్సూరెన్స్	93

అన్‌స్టాపబుల్‌గా...

అమరావతి నగరం అన్‌స్టాపబుల్ నగరంగా అభివృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే బయటపడుతోందని, ఇందుకు కేంద్రం కూడా చేయూతనిస్తోందని చెప్పారు. రాజధాని నిర్మాణం, పోలవరం వంటి అన్ని విషయాల్లోనూ వేగంగా పనిచేస్తున్నామన్నారు. వీటికోసం కేంద్రం కూడా భారీగానే నిధులు ఇస్తోందన్నారు. విశాఖ ఉక్కును ప్రస్తావిస్తూ కేంద్ర, రాష్ట్రాల చొరవ వల్లనే పరిశ్రమ

మిగతా 2లో

వలసదార్లపై మళ్లీ ట్రంప్ విద్వేషం

- వలసల శాశ్వత నిలుపుదలకు ప్రణాళిక
- అమెరికా సమస్యలకు పరిష్కారం 'వెళ్లగొట్టడమే'నట

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వర్ధమాన దేశాల ప్రజానీకం మళ్లీ విద్వేష విషం వెల్లగక్కారు. వర్ధమాన దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామని బెదిరింపులకు దిగారు. ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి వాషింగ్టన్‌లో ఇద్దరు నేషనల్ గార్డ్ సైనికులను హత్య చేయడాన్ని బూచీగా చూపెట్టి శుక్రవారం నాడు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా వ్యవస్థను పూర్తిగా చక్కదిద్దేందుకు వీలుగా మూడో ప్రపంచ దేశాల నుంచి ఇమ్మిగ్రేషన్ (వలసలు)ను శాశ్వతంగా నిలుపుదల చేస్తాను' అని ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. అమెరికా స్థూల సంపదలో భాగం కాని ప్రతి ఒక్కరినీ పంపించివేస్తామని, తన పూర్వ అధ్యక్షుడు జోయ్ బిడెన్ మంజూరు చేసిన 'లక్షలాది ప్రవేశాల'ను కూడా రద్దు చేస్తామని ఆయన బెదిరించారు. అలాగే ఏ దేశం నుంచి వచ్చినవారికైనా ఇక నుంచి గ్రీన్ కార్డుల మంజూరు విషయంలో మరింత కఠినమైన పున్నపరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అమెరికా పౌరులు కానివారికి ఫెడరల్ ప్రభుత్వ ప్రయోజనాలకు, రాయితీలకు తెర దించుతామని చెప్పారు. పశ్చిమ నాగరికతకు అనువుగాకపోయినా..ఇక్కడ భద్రతకు సమస్యగా పరిగణించినా అలాంటి వారందరినీ పూర్తిగా ఆయా దేశాలకు పంపించివేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మకంగా మారిన జన సమూహాలను, అక్రమ వలస సమూహాలను భారీగా తగ్గించే చర్యల్లో భాగంగానే ఈ లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వలసదార్లను వెనక్కి వెళ్లగొట్టడమే ప్రస్తుతం అమెరికా సమస్యలకు ఏకైక పరిష్కారమని ఆయన తెలిపారు. అమెరికాలో 5.3 కోట్ల మంది వలసదార్లున్నారని, వీరంతా ఒకవైపు ప్రభుత్వ ప్రయోజనాలు, రాయితీలు అందుకుంటూనే మరోవైపు వీరిలో అత్యధిక మంది

మిగతా 2లో



ఆసుపత్రిలో పెంచలయ్య భౌతికకాయం

బరితెగించిన గంజాయి ముఠా

యువ కళాకారుని హత్య

నెల్లూరులో దారుణం

సిపిఎం తీవ్ర ఖండన

పెంచలయ్య (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- నెల్లూరు, అమరావతి బ్యూరో

నెల్లూరులో గంజాయి ముఠా బరితెగించింది. గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తున్న యువకళాకారుడిపై విరుచుకుపడింది. తన పిల్లలతో కలిసి వస్తున్న ఆయనపై నడిరోడ్డు మీద అమానుష దాడికి దిగింది. కత్తులతో వెంటాడి దారుణంగా హత్య చేసింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన నగరంలో కలకలం రేపింది. ఒక పథకం ప్రకారం గంజాయి ముఠా చేసిన ఈ దాడిలో ప్రజానాట్యమండలి కళాకారుడు, డివైఎఫ్ఐ మాజీ నేత, సిపిఎం కార్యకర్త కె. పెంచలయ్య (37) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ అమానుష దాడిని సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీలతో పాటు, ప్రజానాట్యమండలి, డివైఎఫ్ఐలు తీవ్రంగా ఖండించాయి. హత్యకు కారకులను గుర్తించి, వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న పెంచలయ్య నెల్లూరు రూరల్‌లో ప్రజానాట్య మండలి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన గంజాయి సంస్కృతికి వ్యతిరేకంగా ఆయన ప్రజలను చైతన్య పరచడానికి అనేక కళారూపాలను రూపొందించి, ప్రదర్శించాడు. పోలీస్ శాఖ సహకారంతో కూడా కొన్ని కార్యక్రమాలు చేశాడు. గంజాయి మానండంటూ స్థానికంగా ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు. ఇది స్థానిక గంజాయి ముఠాకు ఏమాత్రం నచ్చలేదు. దీంతో కొంతకాలంగా ఆయన కదలికలపై

మిగతా 7లో

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ప్రత్యక్ష కార్యాచరణ

ఉక్కు కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

పంటలకు గిట్టుబాటు ధరలేక రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని రైతు సంఘాలతో కలిసి ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ధాన్యం బస్తాను రూ.1,800కు కొనాల్సి ఉండగా, రూ.1,400 నుంచి రూ.1,500 మధ్య కొనుగోలు చేస్తున్నారన్నారు. రూ.300 నుంచి 400 వరకు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతుల నుండి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి రోజూ చెబుతున్నారని, రైతులు వ్యయప్రయాసలకోర్చి కొనుగోలు కేంద్రం వద్దకు పంటను తీసుకొని వెళ్తే మిల్లర్లకు అమ్ముకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని అన్నారు. రైతులను ఆదుకోవడంలో టిడిపి కూటమి ప్రభుత్వం విఫలమైందని వివరించారు. పత్తి రేట్లు గణనీయంగా పడిపోయాయని తెలిపారు. అమెరికా నుండి పత్తి దిగుమతులపై ఎటువంటి సుంకాలూ లేకపోవడంతో నేరుగా అక్కడి నుండే దిగుమతి చేసుకొని ఇక్కడి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అరటి పంటకు కూడా గిట్టుబాటు ధర రావడం లేదని తెలిపారు. గతంలో టన్నుకు సుమారు రూ.22 వేల వరకు ధర వచ్చేదని, ఇప్పుడు రూ.2 వేలు కూడా రావడం లేదన్నారు. కోత, మోత ఖర్చులు అధికంగా అవుతుండడంతో రైతులు పంటను పొలంలోనే వదిలేస్తున్నారని తెలిపారు. ఉల్లి, మిర్చి రైతులను ఆర్థికంగా ఆదుకుంటామన్న ప్రభుత్వ మాటలు ఉత్తివిగానే మిగిలాయన్నారు. ఇప్పటికైనా రైతుల నుండి పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిలో పాల్గొంటున్న కార్మికులకు పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించాలని వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించే కుట్ర పన్నుతుంటే, దాన్ని అడ్డుకోవాల్సిన రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంతో చేతులు కలిపి ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇటీవల ప్లాంట్ యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌ను సమర్థిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉత్పత్తికి, వేతనాలకు లింక్ పెట్టడమంటే కార్మికుల శ్రమకు విలువ లేకుండా చేయడమేనన్నారు. ఉత్పత్తి పెంచితేనే జీతాలు చెల్లిస్తామని చెప్పడం విడ్డూరమని, ఇది కార్మికులను బయటకు నెట్టే కుట్ర అని తెలిపారు. విశాఖలో పెట్టుబడిదారుల సమ్మిట్ జరిపి పెట్టుబడిదారులకు రాయితీలిచ్చారని, స్టీల్ ఉత్పత్తిలో భాగస్వామ్యమైన కార్మికులకు మాత్రం జీతాలు కోతపెట్టడం దుర్మార్గమని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి కోసం కాకుండా పరోక్షంగా దాన్ని మూసివేసేందుకు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం, నాసిరకమైన బొగ్గు, నాసిరకమైన రా మెటీరియల్ వల్ల ప్లాంట్‌లో ఉత్పత్తి నాణ్యత తగ్గుతోందని, దీని నిర్వహణ మొత్తం మోడీ కనుసన్నల్లోనే జరుగుతోందని అన్నారు. పిఎంఒ ఆదేశాలను అనుసరించి స్టీల్ సిఎమ్‌డి పనిచేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్లాంట్‌లో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అవినీతికి పాల్పడుతోందన్నారు. దీనిపై విచారణ చేసి నాసిరకమైన ముడి సరుకులను సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేటి నష్టాలకు ప్రధానమైన కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలేనని వివరించారు. ప్లాంట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల కూడా నష్టాలొస్తున్నాయని తెలిపారు. నైపుణ్యం కలిగిన కార్మికులను తొలగించారని, సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఈ మధ్య బ్లాస్ట్ ఫర్నేస్-3 కన్వేయర్ బెల్ట్ నడుస్తుండగానే తెగిపోయిందని వివరించారు. ఇది ఎందుకు తెగిపోయింది? దీనికి కారణమేమిటి? అని ప్రశ్నించారు. సిఎమ్‌డి తీసుకోవాల్సిన చర్యలకు ఒక అధికారిని బాధ్యునిగా చేసి సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. కార్మికుల ఆందోళన న్యాయబద్ధమైనదని, దీనికి సిపిఎం పూర్తి మద్దతు తెలుపుతోందని తెలిపారు.

రాజధానికి మరో 20 వేల ఎకరాలు

- 7 గ్రామాల్లో సమీకరణ
- 'పిపిపి' మెడికల్ కళాశాలల్లో నియామకాల బాధ్యత కాంట్రాక్టు సంస్థలదే
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం
- మూడో దశ కూడా ఉంటుందన్న మంత్రి కొలుసు పార్థసారధి

కేబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో రెండో దశ కింద 16,666.57 ఎకరాలను రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి సచివాలయంలో మీడియాకు వివరించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) పరిధిలోని వైకుంఠపురం, వడ్డమాను, పెదపరిమి, కార్లపూడి, హరిశ్చంద్రపురం, పెద్ద మద్దూరు, ఎంద్రాయి గ్రామాల్లో ఈ భూములను సమీకరించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని పార్థసారధి వెల్లడించారు. ఇవి కాకుండా ప్రభుత్వ, అసైన్డ్, దేవదాయ భూములు సుమారు మరో 3,500 ఎకరాలు ఉంటాయని తెలిపారు. భూ సమీకరణకు అంగీకారం తెలుపుతూ ఈ గ్రామాల్లో గ్రామసభలు తీర్మానం చేశాయని చెప్పారు. రాజధాని అభివృద్ధి కోసం అవసరమైతే మూడో దశలో కూడా భూములను తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. అలాగే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) ఆధ్వర్యాన నిర్మించనున్న ఆస్పత్రుల్లో సిబ్బంది నియామకం ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగబోదని, కాంట్రాక్టు పొందిన కంపెనీనే నియమిస్తుందని తెలిపారు. తొలిదశలో పిపిపి కింద నిర్మాణం చేయనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల కళాశాలలకు గతంలో కేటాయించిన భూముల్లో కోత విధించామన్నారు. ఆదోని కళాశాలకు గతంలో కేటాయించిన 59.10 ఎకరాలను 49.64 ఎకరాలకు తగ్గించామన్నారు. మదనపల్లెలో 97 ఎకరాలను 52.47 ఎకరాలకు, మార్కాపురంలో 49.99 ఎకరాలను 47.10 ఎకరాలకు, పులివెందులలో 51.51 ఎకరాలను 48.50 ఎకరాలకు తగ్గించామని తెలిపారు. 33 ప్లస్ 33 ఏళ్ల రాయితీకాలం తర్వాత అన్ని మౌలిక సదుపాయాలు, ఆస్తులు ప్రభుత్వానికి తిరిగి బదిలీ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వ కోటా కింద నీట్ అలైన్డ్ రిజర్వేషన్ కేటగిరీలతో 50 సీట్లు ఉంటాయని, ఇవి పూర్తిగా రాష్ట్రానికి చెందిన విద్యార్థులకే కేటాయిస్తామన్నారు. మిగిలిన సీట్లకు ఎపి ఉన్నత విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) ఫీజులను నిర్ణయిస్తుందన్నారు. కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచితంగా ఉంటాయని, 30 శాతం కాంట్రాక్టు పరిధిలో ఉంటాయని వివరించారు. రెండేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రుల్లోని సిబ్బందిని పిపిపి ఆస్పత్రులకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. పిపిపి ఆస్పత్రులకు ప్రభుత్వాస్పత్రి పేరుతో పిపిపి భాగస్వామి పేరు కూడా పెట్టుకోవచ్చునని చెప్పారు. ప్రైవేట్ ఆయుష్ ఆస్పత్రులను క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010 పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చట్ట సవరణ ద్వారా ప్రైవేట్ ఆయుష్ ఆస్పత్రులను తగు విధంగా నియంత్రించొచ్చున్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ అభివృద్ధిలో అదాని ఇన్‌ఫ్రా, అదాని కొనెక్స్, అదాని పవర్, భారతీ ఎయిర్‌టెల్, నెక్స్‌ట్రా డేటా, నెక్స్‌ట్రా వైజాగ్ కంపెనీలను భాగస్వామ్యులు చేయాలని రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనకు ఆమోదం తెలిపామన్నారు. టిడ్కోపై ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిందని తెలిపారు. మంత్రుల బృందాన్ని

మిగతా 2లో

ప్రాణాలు తోడేస్తున్న ఎస్ఐఆర్

- గుజరాత్‌లో గుండెపోటుతో మరో బిఎల్ఓ మృతి

గాంధీనగర్ : కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అమాయకులను పొట్టనపెట్టుకుంటోంది. పని ఒత్తిడితో మానసిక వేధనకు గురై పదుల సంఖ్యలో చనిపోతున్నారు. ఈ క్రమంలో గుజరాత్‌లో మెహ్సానా జిల్లాలోని సుదాసన గ్రామంలో పోలింగ్ కేంద్రం స్థాయి అధికారిగా 'ఎస్ఐఆర్' విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు దినేష్ రావల్ (50) శుక్రవారం నాడు గుండెపోటుతో చనిపోయారు. 'ఎస్ఐఆర్'తో ముడిపడిన మరణాలతో ఇది మూడోది కావడం ఆందోళన కలగిస్తోంది. ఎస్ఐఆర్ పని ఒత్తిడితోనే దినేష్ చనిపోయారని ప్రతిపక్షాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 20న ఖేడా జిల్లాలోనూ, ఇదే నెల 21న గిర్ సోమనాథ్ జిల్లాలోనూ ఇలాగే ఇద్దరు ఉపాధ్యాయులు చనిపోయారు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, తమను ఈ ప్రక్రియకు దూరంగా ఉంచాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.

శ్రీలంక కకావికలం

- దిత్వా తుపానుతో విధ్వంసం
- కూలిన కొండచరియలు, ముంచెత్తిన వరదలు
- 100 మంది పైగా మృతి -
- తమిళనాడు దిశగా కదులుతున్న తుపాను
- రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

శ్రీలంకలోని వెల్లంపిటియాలో భారీ వర్షాలకు జలమయమైన వీధులు

కొలంబో/అమరావతి బ్యూరో : దిత్వా తుపాను శ్రీలంకలో పెను విషాదాన్ని, బీభత్సాన్ని కలిగించింది. పలుచోట్ల కొండచరియలు కూలి, వరదలు సంభవించి శుక్రవారం సాయంత్రానికి 100 మందికి పైగా మరణించారని, డజన్ల సంఖ్యలో గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. మరోవైపు కుండపోతగా వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. కాగా తమిళనాడు తీరం వైపుగా తుపాను కదులుతోంది.

రేపు తీరం దాటనున్న తుపాను!

నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ఉత్తర, వాయువ్య దిశగా నెమ్మదిగా కదుతులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది పుదుచ్చేరికి 410 కిలోమీటర్లు, చైన్నైకి 510 కిలో 510 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పుదుచ్చేరి, కరైకల్, మాహె, యానాంల్లో శనివారం సెలవు ప్రకటించారు. తుపాను గడిచిన ఆరు గంటల్లో మూడు కిలోమీటర్ల వేగంతో కదులుతుందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నెల 30వ తేదీ తెల్లవారుజామున తీవ్ర వాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా ఆంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మత్స్యకారులు మంగళవారం వరకూ సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో శని, ఆదివారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడా భారీ వర్షాలు, కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దిత్వా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. దక్షిన కోస్తాతీరం వెంబడి గంటలకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొన్నారు. 29వ తేదీన చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు,

మిగతా 7లో

అంగన్‌వాడీ హెల్పర్‌పై దాడి

- నిందితులపై కేసు నమోదు
- రాప్తాడులో అధికారపార్టీ దాష్టీకం

ప్రజాశక్తి -అనంతపురం

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం మంగాపురం గ్రామం అంగన్‌వాడీ హెల్పర్‌పై అధికారపార్టీ నాయకులు దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి కర్రలతో దాడికి దిగారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు స్పందించారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...మంగాపురం గ్రామానికి చెందిన ఇంద్రజకు 2019లో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టు వచ్చింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఆ పోస్టుకు రాజీనామా చేయాలని అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు గోళ్ల శ్రీనివాసులు, ఆయన కుమారుడు విష్ణు ఒత్తిడి తెస్తున్నారు. అంగన్‌వాడీ పోస్టుకు ఇంద్రజ రాజీనామా చేయకపోవడంతో శ్రీనివాసులు, విష్ణుతోపాటు శ్రీనివాసులు భార్య నాగమ్మ, బావమర్ది ఓబయ్యలు బుధవారం ఆమె ఇంట్లోకి చొరబడి దాడి చేశారు. తాను రాజీనామా చేయలేదని పదేపదే దాడులు చేయడానికి శ్రీనివాసులు కుటుంబం వస్తోందని బాధితురాలు పేర్కొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ఇంద్రజపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి శ్రీదేవి, నాయకులు ఉషారాణి, పద్మావతి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, జిఎం.నరసింహులు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

760 కిలోల గంజాయి స్వాధీనం

- ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - చింతపల్లి (అల్లూరి జిల్లా)

అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో నిల్వ ఉంచిన 760 కిలోల గంజాయిని చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు స్వాధీనం శుక్రవారం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంజాయి అక్రమ రవాణాపై ముందస్తు సమాచారం మేరకు చింతపల్లి సిఐ ఎం.వినోద్ బాబు, అన్నవరం ఎస్ఐ జి.వీరబాబు నేతృత్వంలోని పోలీసు బృందాలు వర్తనపల్లిలోని ఓ ఇంటిపై దాడి చేశాయి. 25 బస్తాల్లో నిల్వ ఉంచిన గంజాయిని పట్టుకున్నాయి.

దీని విలువ బహిరంగ మార్కెటులో సుమారు రూ.3.80 కోట్లు ఉంటుందని అంచనా వేశాయి. అక్రమ రవాణాలో ఏడుగురు స్మగ్లర్ల ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు స్మగ్లర్లు పరారీలో ఉన్నారని చింతపల్లి డివిజన్ అదనపు ఎస్పి నవజ్యోతి మిశ్రా తెలిపారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయన్నారు. ఘటనా స్థలంలో గంజాయితో పాటు బొలెరో వాహనం, సెల్‌ఫోన్లు, కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నాణ్యత పేరుతో పత్తి కొనుగోలు చేయని సిసిఐ

- కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన
- అధికారులను అడ్డగింత
- చర్చల అనంతరం పత్తి కొనుగోలు ప్రారంభం

సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద సిపిఎం, రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ (కర్నూలు జిల్లా)

నంద్యాల మురారి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాల పేరుతో రెండు రోజుల నుండి పత్తి కొనుగోలు నిలిపేయడంతో రైతులు ఆగ్రహించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళనకు దిగారు. శుక్రవారం ఉదయం నుండి సిసిఐ అధికారులను బయటకు వెళ్లనీయకుండా అడ్డగించారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చిన మొత్తం పత్తిని ఎలాంటి షరతులూ లేకుండా రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వారి ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు నరసింహనాయక్, వి.బాల వెంకట్, పి.నరసింహ, కృష్ణ తదితరులు రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్, టి.రామచంద్రుడు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కోసం సిసిఐ పెట్టిన షరతుల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. స్లాట్ బుకింగ్ పేరుతో పది రోజులు కాలయాపన చేశారని, తీరా కొనుగోలు కేంద్రాలకు పత్తి తెచ్చిన తర్వాత నాణ్యత పేరుతో అధికారులు పత్తి వాహనాలను వెనక్కి తిప్పి పంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు కేంద్రానికి పత్తి తెచ్చినందుకు అయిన బాడుగ, భోజనం ఖర్చులు, లోడింగ్, అన్‌లోడింగ్ ఖర్చులు తడిసి మోపెడవుతోందన్నారు. వీటన్నిటితో పాటు స్లాబుల పేరుతో ధరలో మోసం ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టాల పాలవుతున్నారన్నారు. పత్తి కొనుగోలు నిబంధనలను సడలించాలని, ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాన్ని ఉపయోగించుకొని స్లాట్ బుకింగ్ సమయంలోనే నాణ్యతను పరిశీలించి పత్తి కొనుగోలు కేంద్రాలకు వద్దకు తీసుకెళ్లాలా లేదా అనే నిర్ణయాన్ని సిసిఐ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసినా రైతులు పట్టు విడవకుండా సమస్య పరిష్కారం అయ్యేవరకు వెళ్లే ప్రసక్తి లేదని కూర్చోవడంతో చివరకు అధికారులు జోక్యం చేసుకోవడంతో పత్తి కొనుగోలు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కర్నూలు, ఓర్వకల్, డోన్, క్రిష్ణగిరి మండలాల పత్తి రైతులు ఉన్నారు.

నా కుమార్తెకు పింఛను ఇప్పించండి

- ఎమ్మెల్యే దివ్యను వేడుకున్న తల్లి

ప్రజాశక్తి- కోటనందూరు

పెన్షన్ కోసం కుమార్తెతో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్యను కలిసిన నూకరత్నం

తమ కుమార్తెకు వికలాంగ పింఛను ఇప్పించాలంటూ తుని ఎమ్మెల్యే యనమల దివ్యను కలిసి ఓ తల్లి వేడుకుంది. ఎస్ఆర్.పేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య శుక్రవారం వచ్చారు. విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా కోటనందూరు మండలం ఎస్ఆర్.పేటకు చెందిన పిల్లి నూకరత్నం... తన పదేళ్ల కుమార్తె దుర్గాభవానిని తీసుకుని ఎమ్మెల్యే వద్దకు వెళ్లారు. 'నా కుమార్తె పుట్టుకతోనే వికలాంగురాలు. పింఛను కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదు. కూలిపనులు చేసుకునే తమకు కుమార్తె ఆలనా పాలనా కష్టంగా ఉంది. పింఛను మంజూరు చేస్తే కొంత ఊరట లభిస్తుంది'. అని ఎమ్మెల్యే ఎదుట నూకరత్నం కన్నీరుమున్నీరయ్యారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎంపిడిఒ పి.వెంకటనారాయణతో మాట్లాడారు. ఎస్ఆర్ పేటకు చెందిన నూకరత్నం కుమార్తెకు పింఛను మంజూరు చేయాలని సూచించారు.

బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు ఫూలే

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, లోకనాథం తదితరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

బడుగు, బలహీన వర్గాల వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు ఫూలే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. జ్యోతిరావు ఫూలే వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని గ్రీన్‌పార్కు హోటల్ జంక్షన్‌లో ఉన్న ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి 18వ శతాబ్దంలోనే ఫ్యూడల్ సంకెళ్లను తెగ్గొట్టాలని ఎదురు తిరిగి పోరాడిన యోధుడు ఫూలే అని కొనియాడారు. మహిళా విద్య కోసం పాటుపడ్డారని, సావిత్రిబాయి ఫూలేను పెళ్లి చేసుకొని ఆవిడ ద్వారా ఆడపిల్లలకు విద్యను అందించేందుకు కృషి చేశారన్నారు. ఆ క్రమంలో అనేక అవమానాలు, దాడులు ఎదుర్కొన్నారని వివరించారు. వాటన్నింటినీ సహించి అందరికీ చదువు అందేలా కృషి చేశారన్నారు. పాలకుల తీరుతో నేటికీ అందరికీ విద్య కలగానే ఉందని, నేటి ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చాయని వివరించారు. విద్యా వ్యవస్థను కార్పొరేటీకరించారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సక్రమంగా విడుదల చేయడం లేదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేదలకు వైద్యం భారమవుతుందని చెప్పారు. జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే దంపతుల కలలను నేటి ప్రభుత్వాలు సమాధి చేస్తున్నాయని అన్నారు. కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే జ్యోతిరావు ఫూలేకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కెఎం.శ్రీనివాసరావు, బి.పద్మ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'స్వేచ్ఛా గీతం'.. సహస్ర గానం

- ఒకేసారి వెయ్యిమంది విద్యార్థుల ఆలాపన
- మరో తరానికి అంకితం ఈ గీతం
- ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరునాయుడు

పాడుదుమా స్వేచ్ఛాగీతం ఆలపిస్తున్న విద్యార్థులు, మాట్లాడుతున్న గంటేడ గౌరునాయుడు (ఇన్‌సెట్‌లో)

ప్రజాశక్తి - పార్వతీపురం

రచయిత గంటేడ గౌరునాయుడు మాస్టారు రచించిన దేశభక్తిని రగిలించే 'పాడుదమా స్వేచ్ఛా గీతాన్ని' శుక్రవారం వేలాదిమంది విద్యార్థులు ఒకేసారి ఆలపించారు. విద్యార్థులంతా ఉత్సాహభరితంగా గానమృతంగా ఈ గీతాన్ని వెలుగెత్తి చాటారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పుస్తక మహోత్సవ కమిటీ సభ్యులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ రేగిడి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరిన సమయంలో విద్యార్థుల కోరిక మేరకు రచించిన పాటకు ఇంతటి కీర్తి రావడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయగీతంతో పాటు ఈ పాటకు కూడా మంచి గుర్తింపు రావాలని ఆశించి సుమారుగా మూడు నెలల పాటు నిర్విరామ కృషితో కూర్చిన పాటని అన్నారు. పాట పుట్టుకకు మూడు దశాబ్దాలు దాటిందని తెలిపారు. దేశానికి పట్టిన దెయ్యం లాంటి దరిద్రాన్ని వదిలి పెట్టేందుకు ఈ పాట అంకితం కావాలని ఆశించానన్నారు. దేశభక్తి అంటే జెండాలో ఉన్న మూడు రంగులు మాత్రమే కాదని మూడు మతాల కలయికని, ఆ ఐక్యతతోటే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ గీతానికి ఇప్పటికే మహారాష్ట్రలోని పాఠశాలల్లో తొమ్మిదో తరగతి తెలుగు వాచకం కుమార భారతిలో పాఠ్యాంశంగా చేర్చిన గౌరవం దక్కిందని, ఏలూరులో జరిగిన బాలోత్సవంలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు సామూహికంగా ఆలపించగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదయ్యిందని తెలిపారు. దేశవ్యాప్తంగా పేరు సంపాదించిన ఈ గీతం పుట్టినిల్లు పార్వతీపురం కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. యుటిఎఫ్ నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ గానాన్ని ముందు తరాలకు స్ఫూర్తిదాయకంగా అందించాలని కోరారు. పుస్తక మహోత్సవంలో వేలాదిమంది విద్యార్థులతో ఈ గీతాన్ని మరోసారి సామూహికంగా ఆలపించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, విద్యావంతులకు, మేధావులకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డివిఇఒ కె.నాగేశ్వరరావు, పలు కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థపై సిఎం తీవ్ర అసంతృప్తి

- తక్షణమే ప్రక్షాళన చేయాలని వ్యాఖ్య

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంత్రివర్గ భేటీ అనంతరం ఆయన సహచర మంత్రులతో అంతరంగికంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రెవెన్యూ వ్యవస్థ చాలా సమస్యాత్మకంగా మారిందని, దానిని తక్షణమే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. వస్తున్న ఫిర్యాదులను కూడా గట్టిగా పరిశీలించాలని ఆయన సూచించారు. సాదా బైనామాల గడువును పొడిగించే అంశంపై కూడా చర్చ జరిగింది. రాజధాని నిర్మాణంలో రెండో దశ భూసమీకరణపై కూడా చర్చ సాగినట్లు సమాచారం.ముందుగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ భూ సమీకరణకు రైతుల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయా అని ప్రశ్నించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ తొలుత రైతుల నుంచి అభ్యంతరాలు రాగా అధికారులు సక్రమంగా డీల్ చేయలేకపోయారని చెప్పారు. తరువాత తాను స్వయంగా రైతులతో మాట్లాడానని, దీంతో వారు అంగీకరించారని చెప్పారు. బ్యాంకుల శంకుస్థాపనకు సంబంధించిన వివరాలను కూడా ఆయన మంత్రులతో పంచుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి, ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ నుంచి అనేక హామీలు లభించాయని చంద్రబాబు మంత్రులకు వివరించారు.

కొత్తగా 8,190 పెన్షన్లు

- 1న గోపాలపురంలో పంపిణీ చేయనున్న సిఎం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద 8,190 మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసినట్లు గ్రామీణ పేదరిక నిర్మూలనశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం రూ.3.28 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం కోసం నవంబరు నెలలో 63,25,999 మంది లబ్ధిదారులకు రూ.2,738.71 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రూ.21,280 కోట్లు పెన్షన్ల కింద లబ్ధిదారులకు అందజేశామన్నారు. డిసెంబరు ఒకటిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం, గోపాలపురం గ్రామ సచివాలయ పరిధిలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పెన్షన్‌దారులకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు.

మంత్రి నారాయణకు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలపు జీతం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికుల సమ్మెకాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణను ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పి శ్రీనివాసరావు తదితరులు రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం కలిపి వినతిపత్రాన్ని అందజేశారు. సమ్మెకాలపు జీతాన్ని చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆప్కాస్ సంస్థ ఆధ్వర్యాన ఉద్యోగ విరమణ చేసిన వారి పిల్లలకు ఉద్యోగాలివ్వాలని, మున్సిపల్ వర్కర్స్‌కు ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. వినతిపత్రంలోని అంశాలపై స్పందించి మంత్రి పి నారాయణ మాట్లాడుతూ.. సమ్మెకాలపు జీతం వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర సమస్యలను మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు.

వసతి గృహాల్లో అక్రమాలను సహించేది లేదు : మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసి సంక్షేమ వసతి గృహాలు, ఎంజెపి గురుకులాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కడప జిల్లా పులివెందులకు అదనపు బిసి సంక్షేమ అధికారిని సస్పెండ్ చేశామని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె అక్రమాలకు పరోక్షంగా సహకరించిన జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారిని కమిషనరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. పులివెందుల అదనపు బిసి సంక్షేమాధికారి బి జ్యోతిపై ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. ఈ నేపథ్యంలో జాయింట్ డైరెక్టరుతో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ విచారణలో వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను విధుల్లోంచి సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు పరోక్షంగా సహకరించిన జిల్లా బిసి సంక్షేమాధికారి అంజలిదేవిని విధుల్లోంచి రిలీవ్ చేసి, కమిషనరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వసతి గృహ సిబ్బంది అక్రమాలకు పాల్పడటం బాధాకరమన్నారు.

5 ప్రధాన నగరాల్లో వాణిజ్య సముదాయాలు

ఆప్కో, లేపాక్షి, జిసిసి ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడత ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాల్లో వాణిజ్య సముదాయాలను ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడలోని ఒక హోటల్‌లో రాష్ట్ర చేనేత, హస్తకళల సలహాదారు సుచిత్ర ఎల్ల, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, కమిషనరు రేఖారాణితో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో వచ్చే నెల 8 నుంచి 14వ తేదీ వరకూ లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

జంట హత్యల కేసులో

పిన్నెల్లి సోదరుల మధ్యంతర బెయిల్ రద్దు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పల్నాడు జంట హత్యల కేసులో వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం రద్దు చేసింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలు ట్యాంపర్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇద్దరిని చంపిన వ్యవహారంలో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌కు ఏమాత్రం అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. వెంటనే అరెస్టు చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం స్పష్టం చేసింది. లొంగిపోవడానికి రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి సోదరుల తరపున న్యాయవాదులు కోరారు. ముందస్తు బెయిల్ విషయంలో సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. కేసు దర్యాప్తులో పోలీసుల నుంచి నిందితులకు పూర్తి సహకారం అందుతోందని ధర్మాసనం పేర్కొంది. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ప్రభుత్వాన్ని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కస్టోడియల్ దర్యాప్తు తప్పనిసరని స్పష్టం చేసింది. లోపలికి వెళ్లే ప్రముఖుల్లో మీరు కూడా ఉండండి అంటూ వ్యాఖ్యానించింది.

అమరావతిలో బ్యాంక్ స్ట్రీట్

మొదటిపేజీ తరువాయి

కష్టాల నుంచి బయటపడుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, అందుకోసం బ్యాంకులు, కేంద్రం నుంచి కావాల్సిన సాయంపైనా చంద్రబాబు వివరించారు. అమరావతిలో రూ.56 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించామని, ఇప్పటికే ఏడు జాతీయ రహదారులను అనుసంధానం చేశామని తెలిపారు. 2027 నాటికి పోలవరం, 2028 నాటికి రాజధాని నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. రాయలసీమలో కరవు నివారణ కోసం చేపట్టే ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని తదితరులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి బ్యాంకులు మరింతగా సహకరించాలన్నారు. ఇన్ని బ్యాంకులు ఒకేచోట కొలువుతీరడం అద్భుతమని వారు వ్యాఖ్యానించారు.

రెండో విడతలో 16,666.56 ఎకరాల సమీకరణ

- భూముల్చిన రైతులకు గతంలో మాదిరే ప్యాకేజీ : మంత్రి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి కోసం రెండో విడతలో 16,666.56 ఎకరాలను సమీకరించనున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రెండో విడతలో అమరావతి, తుళ్లూరు మండలాల్లోని 7 గ్రామాల్లో భూములు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇందుకు మంత్రివర్గం ఆమోదం లభించిందన్నారు. ప్రస్తుతం రాజధానిలో భూముల ధరలు పెరగాలంటే స్మార్ట్ ఇండస్ట్రీస్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

అంతర్జాతీయ విమానాశ్రయం లేనిదే ఈ ప్రాంతం అభివృద్ధి చెందదని తెలిపారు. అందుకే 500 ఎకరాల్లో దీనిని రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అమరావతి చుట్టూ ఇన్నర్ రింగ్ రోడ్లు, రైల్వే ట్రాక్, స్టేషన్లు, అంతర్జాతీయ క్రీడా నగరానికి సంబంధించి రెండో విడత భూ సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడిలో 7,562 ఎకరాలు, వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమిలో 9,104.57 ఎకరాలు సమీకరించనున్నట్లు తెలిపారు. భూములిచ్చిన రైతులకు గతంలో ఇచ్చిన విధంగానే, జరీబు భూమి ఎకరాకు నివాస ప్లాటు వెయ్యి చదరపు గజాలు, వాణిజ్య ప్లాటు 450 చదరపు గజాలు, మెట్ట భూమి ఎకరాకు నివాస ప్లాటు వెయ్యి చదరపు గజాలు, వాణిజ్య ప్లాటు 250 చదరపు గజాలు కేటాయిస్తామన్నారు.

గతంలో స్పోర్ట్స్ సిటీకి 70 ఎకరాలు మాత్రమే కేటాయించామని, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించాలంటే 2,500 ఎకరాల్లో క్రీడా నగరం ఉండాలని ముఖ్యమంత్రి నిర్ణయించారన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ ఇండస్ట్రీస్‌కు భూ సమీకరణకు అధికారులు కసరత్తు చేస్తున్నారని మంత్రి తెలిపారు. నెలరోజుల్లోగా రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ రైతుల సమస్యలు మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తుందని తెలిపారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

వలసదార్లపై మళ్లీ ట్రంప్ విద్వేషం

మొదటిపేజీ తరువాయి

వైఫల్య దేశాలకు చెందినవారని, మానసిక సంస్థల నుంచి పారిపోయివచ్చినవారని, ముఠాలు, డ్రగ్స్ మాఫియాలకు చెందినవారని మరో పోస్టులో ట్రంప్ విషం చిమ్మారు.

ఆ 19 దేశాలపై మరింతగా విద్వేష జాఢ్యం

అమెరికాకు అత్యంత సమస్యాత్మకం (హై రిస్క్)గా మారినవిగా పేర్కొంటూ 19 దేశాలతో కూడిన జాబితాను అమెరికా పౌర, వలస సేవలు (యుఎస్‌సిఐఎస్) విడుదల చేసింది.

అఫ్గనిస్థాన్, మయన్మార్, బురుండి, ఛాద్, కాంగో, క్యూబా, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, సియెర్రా లియోన్, సోమాలియా, సూడన్, టాగో, తుర్క్మెనిస్థాన్, వెనిజులా, యెమెన్ ఈ జాబితాలో ఉన్నాయి. ఈ దేశాలన్నీ కూడా ఈ ఏడాది జూన్‌లో పర్యాటక నిషేదం విధిస్తూ జారీ చేసిన జాబితాలో ఉన్నవే కావడం గమనార్హం.

రాజధానికి మరో 20 వేల ఎకరాలు

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేసి ఈ నివేదికపై సమగ్రంగా చర్చించి ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై తగు నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. సుమారు 1.44 లక్షల గృహాలను ఉగాదికి లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఓటరు జాబితాల తయారీ, ప్రచురణ కోసం ప్రతియేటా జనవరి మొదటి తేదీతోపాటు ఏప్రిల్, జులై, అక్టోబరు 1వ తేదీలకు అర్హత కల్పిస్తూ ఎపి పంచాయతీరాజ్ చట్టం-1994కు సవరణ చేసేందుకు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపామన్నారు. 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.5 వేలకోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాన్ని పొందేందుకు ఆమోదం తెలిపామన్నారు. ఖాళీ భూమి పన్నుపై 50 శాతం మినహాయింపు ఇచ్చేందుకు 2020 నవంబరు 24లో జారీ చేసిన జిఒ 198లోని రూల్ 7(1)లో చేర్చబడిన నిబంధనల ప్రకారం డ్రాఫ్ట్ బిల్లు ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు. ఎస్‌టి, ఎస్‌సి వినియోగదారులకు రూఫ్‌టాఫ్, గ్రౌండ్ మౌంటెడ్, సోలార్ ఇన్‌స్టాలేషన్ల అమలుకు నాబార్డు నుంచి ప్రభుత్వ హామీతో రూ.3,762.26 కోట్ల రుణానికి ఆమోదం తెలిపామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు కింద కొన్ని పనులకు రూ.542.85 కోట్లకు పరిపాలనా ఆమోదం తెలిపామన్నారు. రెవెన్యూ శాఖలోని ఫారం ఎక్స్ క్లెయిమ్‌లను దాఖలు చేసే కాలాన్ని పొడిగించేందుకు, 2024 జూన్ 15వ తేదీ వరకు జరిగిన లావాదేవీల క్రమబద్ధీకరణను అనుమతించేందుకు ఎపి రైట్స్ ఇన్‌ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్స్ రూల్స్-1989 రూల్ 22(2) నిబంధనల ప్రకారం ఈ సమావేశంలో సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పాల్గొన్నారు.

కొబ్బరి ధర నేలచూపులు

- కనిష్టంగా రూ.4 వేల నుంచి గరిష్టంగా రూ.7 వేల వరకూ పతనం
- ఉత్తరాదికి తగ్గిన ఎగుమతులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కొబ్బరి ధరలు నేలనంటాయి. ప్రాంతీయ మార్కెట్లో బాగా దిగజారాయి. గతంలో పోలిస్తే వెయ్యి కాయలకు రూ.5 వేల నుంచి రూ.7 వేల మేర ధర పతనమైంది. కార్తీక మాసం ప్రారంభానికి ముందు వెయ్యి కొబ్బరి నీటి కాయల ధర రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించడం లేదు. కొబ్బరిలో చిన్నకాయ (బోరాలు) గతంలో రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.17 వేలకు పడిపోయింది. పాత ముక్కుడు కాయలకు రూ.20 వేలు ధర లభించేది. ప్రస్తుతం రూ.15 వేలకు పడిపోయింది. కురిడీ కాయల ధరలూ తగ్గుముఖం పట్టాయి. పాత కాయల్లో గండేరా రకం వెయ్యి పెద్ద కాయలకు గతంలో రూ.30 వేల లభించేది. ప్రస్తుతం రూ.26 వేలకు పడిపోయింది. గటగట చిన్నకాయల ధర రూ.28 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.24 వేలకు పడిపోయింది. కొత్త కాయల్లో గండేరా రూ.29 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.25 వేలకు పడిపోయింది. శీతాకాలం ప్రారంభమైన తరుణంలో ఉత్తరాది రాష్ట్రాల్లో పండగల సమయం ముగియడంతో కాయల వినియోగం తగ్గిందని, ఆయా రాష్ట్రాలకు ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో ధరలు క్షీణించాయని వ్యాపారులు అంటున్నారు.

తగ్గిన ఎగుమతులు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పలు ఉత్తరాది రాష్ట్రాలకు ఈ సీజన్లో రోజుకు 70 నుంచి 90 లారీల వరకూ ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం 35 నుంచి 40 లారీలకు మించి వెళ్లడం లేదని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. జులై నుంచి ఆగస్టు మధ్యలో తమిళనాడు, కేరళలో కొబ్బరి దిగుబడి ఆశాజనకంగా లేదు. దీంతో, ఆంధ్ర కొబ్బరిని ఉత్తరాది రాష్ట్రాల వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేశారు. దీంతో, ధరలు, ఎగుమతులు పెరిగాయి. ప్రస్తుతం కేరళ, తమిళనాడులో దిగుబడి పెరగడంతో ఆంధ్ర కొబ్బరికి డిమాండ్ తగ్గింది. దీంతోపాటు అక్కడి రైతులు కొబ్బరి ధరను తగ్గించి ఎగుమతి చేస్తున్నారు. ఆంధ్ర కాయలతో పోల్చితే కేరళ, తమిళనాడు కొబ్బరి కాయలు 40 శాతం వరకూ పెద్దగా ఉండడంతో వ్యాపారులు వాటివైపే మొగ్గుచూపుతున్నారు. దీంతో, జిల్లా నుంచి ఎగుమతులు పడిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు కొబ్బరికాయల ఎగుమతులు నామమాత్రంగా ఉన్నాయని వ్యాపారులు చెప్తున్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో కొబ్బరి ఒలుస్తున్న కార్మికులు

సిండికేట్ వల్ల మరింత పతనం

స్థానిక వ్యాపారులు సిండికేట్ అవడంతో ధరలు మరింత పతనమయ్యాయి. నీటి కాయల ధరలు పడిపోవడంతో కొబ్బరి రైతులు నష్టపోతున్నారు. ఈ కాయలను వ్యాపారులు కొనుగోలు చేసి నిల్వ చేసుకుని అధిక ధరకు విక్రయిస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పాలనా యంత్రాంగం చర్యలు చేపట్టాలి.

- ముత్యాల జమీలు, కొబ్బరి రైతు, అంబాజీపేట.

మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహనీయుల ఆదర్శంతో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ఆనాటి మహనీయులు నేటి తరానికి ఆదర్శమని పలువురు నేతలు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పూలే అంబేద్కర్ భవన్ విజ్ఞాన కేంద్రం చారిటబుల్ ట్రస్ట్ (పిఎవికెసిటి) ఆధ్వర్యాన శుక్రవారం పూలే చిత్రపటానికి ట్రస్ట్ అధ్యక్షులు అంద్ర మాల్యాద్రి, రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు సహా పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై కేశవరావు మాట్లాడుతూ.. సామాజిక రుగ్మతలు అంతం కావాలంటే చదువు ప్రధానమన్నారు. నేటి పాలకులు చదువును దూరం చేసేలా నూతన విద్యా విధానాలను తీసుకొచ్చినట్లు చెప్పారు. దోపిడీకి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే మన ముందున్న కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, డప్పు కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి జి క్రాంతికుమార్, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి జి రామన్న, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎ అశోక్, రైల్వే రిటైర్డు ఉద్యోగి దస్తగిరి, అభ్యుదయ కళా సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, వృత్తి సంఘాల నాయకులు పూసపాటి వెంకటరావు, ఎంఎస్ఎంఇ ఛైర్మన్ చౌడి కృష్ణ, పౌర సంఘాల నాయకులు పడమటి మురహరి, స్థానిక నాయకులు లాల్ ఖాన్, భాను ప్రసాద్, పుల్లయ్య, ఆంటోని, కోటేశ్వరరావు, తిరుపతిరావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. వరి పండే ప్రాంతాల్లో కోతలు చేపట్టేందుకు కోత మిషన్లు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన పెట్టుబడులు, మొంథా తుపాను కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ధాన్యాన్ని నూర్పిడి చేస్తే, 22 శాతం వరకూ తేమ ఉన్నందున ఇంకా ఆరబెట్టాలని రైతు సేవా కేంద్రం సిబ్బంది వెనక్కి పంపుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదన్నారు. ధాన్యంలో తేమ 22 శాతం ఉంటే మిల్లర్లతో మాట్లాడుకోవాలని, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, కాటా కూలీ రైతే భరించాలని కొందరు సిబ్బంది ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సంచులు కూడా అందుబాటులో లేవన్నారు. ఒకవైపు వాతావరణం, మరోవైపు ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని తెగనమ్ముకోవాల్సి వస్తుందని వెల్లడించారు. దీంతో మిల్లర్లు రూ.1,770 చెల్లించాల్సిన బస్తాకు రూ.1,300 నుంచి రూ.1,400 మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారని తెలిపారు. రైతులను దళారులు ఈ విధంగా దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్ర నటిస్తుందన్నారు. పర్యటనలు, ప్రకటనలు చేస్తే రైతాంగానికి ఊరట కలగదని, తేమ శాతం ఎక్కువగా ఉన్నా నిబంధనలు సడలించి కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

చేనేతల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం

- ఎపి చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.203 కోట్లు వెంటనే చెల్లించాలని, చేనేత కార్మికులకు రూ.25 వేలు అందజేసే పథకాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం విజయవాడలోని ఎంబివికెలో కట్టా శివ దుర్గారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా చేనేతలకు ఇచ్చిన హామీలను అమలు జరపలేదని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ తెలిపారు. కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, చేనేత వస్త్రాలపై జిఎస్‌టి రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వాసా గంగాధర్, డోకుపత్తి రామారావు, నందం చంద్రకళ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురుగుడు సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు బుడద జోగేశ్వరరావు, వృత్తిదారుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో కాస్మోస్ ప్లానిటోరియం

- నిర్మలా, చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాజధాని అమరావతిలో కీలకమైన కాస్మోస్ ప్లానిటోరియం రాబోతోంది. ఈ మేరకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ రాష్ట్రంతో శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ డైరెక్టర్ అన్నపూర్ణి, సిఆర్‌డిఎ కమిషనరు కన్నబాబు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. విద్యార్థుల్లో సైన్స్, ఆస్ట్రోలజీపై ఆసక్తి పెంచేందుకు ఈ ప్లానిటోరియం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ ఒప్పందంపై నిర్మలా సీతారామన్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో పాకిస్తాన్-ఇండియా సరిహద్దుల్లోని అత్యంత ఎత్తయిన పర్వతాలపై కూడా ఇటువంటి ప్లానిటోరియం నిర్మించారని, అన్ని నక్షత్రాలను దగ్గరుండి ఒకేసారి చూసే అవకాశం కనిపించిందని ఆమె ప్రశంసించారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు

- రూ.6 లక్షల జరిమానా

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):

శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్న స్మగ్లర్‌కు ఐదేళ్లు జైలుశిక్ష, రూ.ఆరు లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. ఈ కేసులో తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీటు, చామల రేంజ్‌లో ముద్దాయిని అప్పట్లో అరెస్టు చేశారు. పట్టుబడిన స్మగ్లర్ తమిళనాడు రాష్ట్రం విల్లుపురం జిల్లాకు చెందిన ముట్టియన్ ఆండీగా గుర్తించారు. నిందితుడు నేరం అంగీకరించడంతో ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అనంతరం స్మగ్లర్‌ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి

- ముఖ్యమంత్రికి సిపిఐ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో జూనియర్ కళాశాలల్లో 3,618 మంది, డిగ్రీ కళాశాలల్లో 695 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో 309 మంది కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం జిఓ 114 జారీ చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా అమలు చేయకుండా నిలిపేశారన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 20 ఏళ్లకు పైగా కాంట్రాక్టు లెక్చరర్లుగా వీరంతా పనిచేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడిచినా కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ విషయంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. క్రమబద్ధీకరణ నిలిచిపోవడంతో నలుగురు కాంట్రాక్టు లెక్చరర్లు మానసిక వేదనతో మరణించినట్లు పేర్కొన్నారు.

విదేశీ మారకం నిల్వలు 4.47 బిలియన్లు పతనం

ముంబయి : భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో ఒక్క వారంలోనే భారీ పతనం చోటు చేసుకుంది. నవంబర్ 21తో ముగిసిన వారంలో ఏకంగా 4.472 బిలియన్ డాలర్లు క్షీణించి 688.104 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం వెల్లడించింది. ఇది ఇంతక్రితం వారంలోనూ 5.5 బిలియన్ డాలర్లు తగ్గి 692.576 బిలియన్లకు పరిమితమయ్యాయి. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు నవంబర్ 21తో ముగిసిన వారంలో 1.69 బిలియన్ డాలర్లు తగ్గి 560.6 బిలియన్లకు తగ్గాయని ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గదలకు కారణం. బంగారం నిల్వలు భారీగా 2,675 బిలియన్ డాలర్లు తగ్గి 104.182 బిలియన్లుగా ఉన్నాయి. ఐఎంఎఫ్ వద్ద భారత నిల్వలు 23 మిలియన్లు తగ్గి 4.757 బిలియన్ డాలర్లకు తగ్గాయని ఆర్‌బిఐ వెల్లడించింది.

టిటిడికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల:

టిటిడి శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి అనే యాత్రికుడు శుక్రవారం రూ.కోటి విరాళంగా అందించారు. ఈమేరకు తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డిడిని దాత అందజేశారు.

భారత ఆహార మార్కెట్ రూ.11 లక్షల కోట్లు..!

- కియర్నీ భాగస్వామ్యంతో స్విగ్గీ రిపోర్ట్

న్యూఢిల్లీ : వచ్చే 2030 నాటికి భారత ఆహార మార్కెట్ 125 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.11 లక్షల కోట్లు)కు చేరొచ్చని కియర్నీ భాగస్వామ్యంతో స్విగ్గీ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఆహారపు అలవాట్లు మారడంతో ముఖ్యంగా సంఘటిత రంగం ఆధిపత్యం పెరగనుందని తెలిపింది. భారత జిడిపిలో ఆహార సేవలు 1.9 శాతం వాటాను మాత్రమే కలిగి ఉండటంతో.. ఈ రంగం భారీగా పెరగడానికి వీలుందని కియర్నీ ప్రతినిధి రజత్ తులి పేర్కొన్నారు. ఇతర చైనా, బ్రెజిల్ దేశాలతో పోల్చితే ఇది చాలా తక్కువన్నారు.

ఛత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్‌తో మారుతి సుజుకి ఒప్పందం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తాజాగా ఛత్తీస్‌గఢ్ గ్రామీణ్ బ్యాంక్‌తో ఒక అవగాహనా ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకున్నట్లు తెలిపింది. దీని ద్వారా ఛత్తీస్‌గఢ్‌లో రిటైల్ కార్ ఫైనాన్సింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు పేర్కొంది. ఈ భాగస్వామ్యం ద్వారా కొత్త కార్లు, వాణిజ్య వాహనాల కోసం వినియోగదారులకు ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా మారుతి సుజుకి వాహనాలను కొనుగోలు చేయడం మరింత సులభతరం చేయాలన్నది తమ ఒప్పంద లక్ష్యమని పేర్కొంది.

రెండో అతిపెద్ద కన్స్యూమర్ నోట్‌బుక్ కంపెనీగా ఆసుస్

హైదరాబాద్ : తైవాన్ టెక్నాలజీ దిగ్గజం ఆసుస్ భారతదేశంలో కన్స్యూమర్ నోట్‌బుక్ (ల్యాప్‌టాప్) మార్కెట్లో రెండో అతిపెద్ద కంపెనీగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నట్లు పేర్కొంది. ఐడిసి 2025 జులై నుంచి సెప్టెంబర్ త్రైమాసికం రిపోర్ట్‌లో ఆసుస్ 15.9 శాతం మార్కెట్ వాటాను సాధించింది. గతేడాదితో పోల్చితే 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. కన్స్యూమర్ నోట్‌బుక్ విభాగంలో హెచ్‌పి కంపెనీ మొదటి స్థానంలో ఉంది. 2026 నాటికి భారత్‌లో నంబర్ 1 పిసి బ్రాండ్‌గా ఎదగాలని ఆసుస్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఉపాధ్యాయులకు ఆదర్శం కేశవరెడ్డి

- సాహితీ పురస్కారం సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

నేటితరం ఉపాధ్యాయులకు ప్రముఖ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, అనువాదకులు కొమ్మారెడ్డి కేశవరెడ్డి ఆదర్శమని పలువురు వక్తలు తెలిపారు. కేశవరెడ్డి సాహితీ పురస్కారం-2025 ప్రదాన సభకు గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. స్థానిక రచయిత, అనువాదకులు మోదుగుల రవికృష్ణకు కేశవరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేశవరెడ్డి సాధారణ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకులుగా పనిచేశారని, గొప్ప అనువాదకులుగా పేరుగాంచారని తెలిపారు. గణిత ఉపాధ్యాయుడు అయినప్పటికీ సాహిత్య రంగంలో రాణించడం విశేషమన్నారు. గోర్కి నవల, ఇఎంఎస్ నంబూద్రిపాద్ రచించిన స్వాతంత్ర్య ఉద్యమం పుస్తకంలోని కొంత భాగంతోపాటు పలు జాతీయ, అంతర్జాతీయ రచనలను తెలుగులోకి అనువదించారన్నారు. కేశవరెడ్డి సామాజిక దృక్పదాన్ని ఉపాధ్యాయులు అందిపుచ్చుకోవాలని కోరారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మరుగున పడిన తెలుగు సాహిత్యాన్ని నేటి తరానికి అందించటానికి వాటిని సరళతరం చేసే కృషిలో వందకుపైగా పుస్తకాలకు రవికృష్ణ అనువాదం చేశారన్నారు. చరిత్ర, సైన్స్, ఆంగ్ల, సైద్ధాంతిక సాహిత్యం పట్ల కేశవరెడ్డి అపారమైన విజ్ఞానం సంపాదించారని వివరించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేశవరెడ్డి సాహితీ కృషిని భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో ఆయన కుటుంబం ప్రతి ఏటా పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అనంతరం మోదుగుల రవికృష్ణను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపిక, నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యు రాజశేఖర్‌రావు, ఎం కళాధర్, కేశవరెడ్డి కుటుంబ సభ్యులు ఆంజనేయ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జాషువా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎన్ కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

మోదుగుల రవికృష్ణకు పురస్కారం అందజేస్తున్న లక్ష్మణరావు తదితరులు

సాహితీ గోష్టి బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి, సాహితీ స్రవంతి నాయకులు

గురజాడ వర్ధంతి సందర్భంగా 30న సాహితీగోష్టి

- సాహితీ స్రవంతి, జెవివి నాయకులు

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 30న సాహితీ స్రవంతి, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'గురజాడ రచనలు-ప్రాసంగికత'పై విజయనగరం జిల్లా పరిషత్ హాలులో సాహితీ గోష్టి నిర్వహించనున్నట్లు సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వి.రాజగోపాల్, జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు, సమతా విభాగం రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల తెలిపారు. శుక్రవారం గురజాడ అప్పారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గురజాడ వర్ధంతి సందర్భంగా గురజాడ గౌరవయాత్ర పేరుతో ఆదివారం గురజాడ అప్పారావు నివాసం నుంచి జడ్‌పి సమావేశ మందిరం వరకు ర్యాలీ, జడ్‌పి సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి హాజరవుతారని చెప్పారు. 'గురజాడ ప్రవచించిన దేశభక్తి' గురించి ప్రముఖ కవి అట్టాడ అప్పలనాయుడు, గంటేడ గౌరునాయుడు వంటి ప్రముఖులు వివరిస్తారని వివరించారు. 'ప్రముఖుల స్మారక భవనాలు, చిహ్నాలు పరిరక్షణ-ఆవశ్యకత' అనే అంశంపై ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కెఎస్ చలం, చరిత్ర పరిశోధకులు ఈమని రాణిశర్మ, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ పాల్గొంటారని తెలిపారు. 'గురజాడ స్త్రీ పాత్రల ఔన్నత్యం'పై అనే అంశంపై ప్రముఖ సామాజిక వేత్త పిఎ దేవి, మహిళా చైతన్య రాష్ట్ర కార్యదర్శి కత్తి పద్మ, ఐఎంఎ నాయకులు డాక్టర్ జి.సన్యాసమ్మ తదితరులు ప్రసంగించనున్నట్లు చెప్పారు. 'కన్యాశుల్కం, సామాజిక ప్రయోజనం' అంశంపై మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ప్రొఫెసర్ మేడిపల్లి రవికుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమాల బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, సింహాచలం, జెవివి జిల్లా కార్యదర్శి రమణ ప్రభాత, ప్రధాన కార్యదర్శి, కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రేట్లు మరో పావు శాతం తగ్గొచ్చు

- నిపుణుల అంచనా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ వచ్చే నెలలో నిర్వహించనున్న మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీలో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 3 నుంచి 5 వరకు జరగనున్న మానిటరీ పాలసీ సమావేశంలో 25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) తగ్గించి 5.25 శాతానికి చేర్చే అవకాశం ఉందని రాయిటర్స్ పోల్‌లో మెజారిటీ ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. నవంబర్ 18-26 మధ్య నిర్వహించిన రాయిటర్స్ పోల్‌లో 18 మంది ఆర్థికవేత్తలు ఆర్‌బిఐ ఎంపిసి భేటీలో రెపో రేటును 5.25 శాతానికి తగ్గిస్తుందని అంచనా వేశారు. మరో 18 మంది మాత్రం ఎలాంటి మార్పు ఉండదని భావించారు. ఇటీవల ఆహార ధరల పతనం, వినియోగ వస్తువులపై ప్రకటించిన పన్ను తగ్గింపుల కారణంగా ద్రవ్యోల్బణం రికార్డు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో వినియోగానికి మద్దతు ఇవ్వడానికి ఆర్‌బిఐ రేట్లను తగ్గించొచ్చని భావిస్తున్నారు. ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో 100 బేసిస్ పాయింట్ల కోత తర్వాత ఆర్‌బిఐ ఆగస్టు నుంచి రేట్లను యథాతథంగా కొనసాగిస్తోన్న విషయం తెలిసిందే.

నథింగ్ నుంచి ఫోన్3ఎ లైట్ విడుదల

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల బ్రాండ్ నథింగ్ కొత్తగా ఫోన్3ఎ లైట్‌ను విడుదల చేసింది. ఇందులో బ్లూ వేరియంట్ కూడా ఉందని వెల్లడించింది. ఆఫర్లతో కలిపి ఈ ఫోన్ ప్రారంభ ధరను రూ.19,999గా నిర్ణయించింది. 6.77 అంగుళాల ఫ్లెక్సిబుల్ అమోలెడ్ డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్‌ను 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో రూపొందించింది. ఇందులో 50 ఎంపి మెయిన్ సామ్‌సంగ్ సెన్సార్ కెమెరా సహా 8 ఎంపి, 2ఎంపి కెమెరాలను, సెల్ఫీ కోసం 16 ఎంపి కెమెరాలను పొందుపర్చింది.

గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం మల్లిఖార్జున నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కె ధనలక్ష్మి తదితరులు

ఆశా వర్కర్లతో సమానంగా వేతనాలు

- కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న 2,631 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ఆశా వర్కర్లతో సమాన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని, వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యారాణి, ముఖ్య కార్యదర్శి ఎం మల్లిఖార్జున నాయక్‌ను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, ఇతర నేతలు రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో ఐటిడిఎల పరిధిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు గౌరవ వేతనం కేవలం రూ.4 వేలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఒకే రకమైన పనిచేస్తున్నప్పటికీ వేతనాల, సౌకర్యాల్లో వ్యత్యాసం సరైంది కాదని పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు చెల్లిస్తున్న గౌరవ వేతనంలో సుమారు రూ.3 వేలు వరకూ విధి నిర్వహణ కోసమే ఖర్చు అవుతున్నాయని తెలిపారు. బీమా వర్తింపజేయడం, ఉద్యోగ విరమణ వయోపరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంచడం, 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నటీ లీవు, యూనిఫాం, గ్రాట్యూటీ, సెల్‌ఫోన్స్, రికార్డులు, ప్రయాణ ఖర్చులు చెల్లింపు వంటివి పరిశీలించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రాలు సమర్పించిన వారిలో బి కల్పన, ఎం రజిని, కె బృందావతి, టి ప్రభావతి తదితరులు ఉన్నారు.

ఉద్యోగ కల్పన 20 శాతం పతనం

- సంఘటిత రంగంలో అమాంతం క్షీణత
- గ్లోబల్ జాబ్ సైట్ ఇండీడ్ రిపోర్ట్‌లో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో ఉద్యోగ కల్పన అమాంతం మందగించింది. ఏడాదికేడాదితో పోల్చితే ఈ 2025 అక్టోబర్‌లో సంఘటిత రంగం (ఫార్మల్ జాబ్) కల్పనలో 20 శాతం పతనం చోటు చేసుకుంది. ఇంతక్రితం నెల సెప్టెంబర్ నియామకాలతోనూ పోల్చినా 5.4 శాతం తగ్గుదల నమోదయ్యిందని గ్లోబల్ జాబ్ సైట్ 'ఇండీడ్' ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో ఉద్యోగ కల్పనలో వరుసగా రెండవ నెల క్షీణత చోటు చేసుకున్నట్లయ్యింది. ఇండీడ్ ప్లాట్‌ఫామ్‌లో ఉన్న ఉద్యోగ ప్రకటనల డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది. ఇది భారతదేశంలోని ఫార్మల్ ఎకానమీలో రియల్ టైమ్ నియామక కార్యకలాపాలను ట్రాక్ చేస్తుంది.

ఇండీడ్ రిపోర్ట్ ప్రకారం.. గత మూడు నెలల్లో దాదాపు మూడు వంతుల రంగాలలో ఉద్యోగ ప్రకటనలు తగ్గాయి. దీనికి ప్రధాన కారణం బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో పోస్టింగ్‌లు 25.6 శాతం తగ్గాయి. లీగల్ 22.4 శాతం, రిటైల్ 16.7 శాతం, లోడింగ్. స్టాకింగ్ 15 శాతం చొప్పున ఉద్యోగాల కల్పన తగ్గింది.

రంగం	తగ్గుదల
బ్యాంకింగ్, ఫైనాన్స్	25.6 శాతం
లీగల్	22.4 శాతం
రిటైల్	16.7 శాతం

మందగిస్తున్న ఉద్యోగ మార్కెట్లో కొన్ని రంగాలలో కొంత పురోగతి కనిపిస్తోందని నివేదిక వెల్లడించింది. గత మూడు నెలల్లో క్లీనింగ్, శానిటేషన్ ఉద్యోగ ప్రకటనలు దాదాపు 20 శాతం పెరిగాయి. కమ్యూనిటీ, సోషల్ సర్వీస్ (17.4 శాతం), డెంటల్ (13.1 శాతం), నర్సింగ్ (11.2 శాతం), ఫుడ్ ప్రిపరేషన్, సర్వీస్ (10.3 శాతం), హ్యూమన్ రిసోర్సెస్ (2.3 శాతం)లలో కూడా పెరుగుదల నమోదయ్యింది. అక్టోబర్‌లో 9.1 శాతం ఉద్యోగ ప్రకటనలలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఆయా సంస్థలు అవకాశాలను కల్పించాయని ఇన్‌డీడ్ పేర్కొంది. ఇది గత సంవత్సరం ఇదే నెల కంటే 7.6 శాతం ఎక్కువ. వర్క్ ఫ్రమ్ హోమ్ విధివిధానాలకు సంబంధించి యజమానుల వైఖరిలో మార్పులను రిమోట్ పని విధానాలలో మార్పులను ప్రతిబింబిస్తుందని ఇన్‌డీడ్ తెలిపింది.

ఫారం జి
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము
విఆర్ కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వద్ద స్టీమ్ కోల్ యొక్క ట్రేడింగ్‌లో నిర్వహణ
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మానప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ సబ్ రెగ్యులేషన్ (1) & (4ఎ) క్రింద)
సవరణ
27 నవంబర్ 2025 తేదీన ప్రజాశక్తి ఎపి ఎడిషన్‌లో కాలం నెం. 15లోని తేది 25 జనవరి 2026గా తప్పుగా ప్రచురించడమైనది. కావున కాలం నెం. 15ను 25 ఫిబ్రవరి 2026గా చదువుకోనవలెను. మిగిలినవి యధాతదముగా ఉంటాయి.
సం/- సిఎ ఇమ్మనేని చైతన్య కిరణ్, రిజల్యూషన్ ప్రొఫెషనల్

సంపాదకీయం

ఎస్ఐఆర్ గందరగోళం

భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా వుంది. ప్రతిపక్ష పాలిత కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు తాజాగా శుక్రవారంనాడు బిజెపి అడ్డాగా భావించే గుజరాత్‌లో కూడా బిఎల్ఓల మృతి వార్తలు ప్రజలకు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు వాదనలు వింటున్నప్పటికీ, అదే లోపభూయిష్ట విధానాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ కొనసాగించడం వివాదాస్పదం. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. బీహార్ నుంచి వచ్చిన డేటా ప్రకారం ఈ ప్రక్రియ ఎన్నికల ఫలితాలను పెద్దగా మార్చలేదంటూ కొన్ని విశ్లేషణలు వచ్చినా అనుమానాలు అలాగే వున్నాయి. ఓటర్ల లింగ నిష్పత్తి తీవ్రంగా పడిపోయింది. ఇతర ప్రాంతీయ అంశాల్లో వక్రీకరణలు కూడా ఆందోళన కలిగించే విధంగానే ఉన్నాయి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నప్పటికీ, నిజమైన ఓటర్లు ఇప్పటికీ ఆ ఫారాల కోసం పరుగులు పెడుతున్నారు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం కొనసాగుతోంది. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలు కేవలం కాగితాలపైనే ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలు వెల్లడిస్తున్నాయి.

డాక్టర్ మన్మోహన్ సింగ్ కేసు (1999)లో గౌహతి హైకోర్టు ప్రజాప్రాతినిధ్య చట్టం (1950) లోని నిబంధనలను అన్వయించి విశదపరిచింది. సాధారణ నివాసి అంటే ఆ ప్రదేశంలో నివసించే వ్యక్తి; సాధారణంగా ఎవరైనా ఆ వ్యక్తిని అక్కడి నివాసిగా అంగీకరిస్తాడనే భావనగా వివరించింది. ఈ సూత్రాన్ని ప్రాతిపదికగా తీసుకుని, ఇసిఐ అలాగే న్యాయవ్యవస్థ సాధారణంగా అక్కడ నివసిస్తున్న ఏ వయోజనుడినైనా సరైన ఓటర్‌గా పరిగణించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ అవగాహనను తలకిందులు చేస్తోంది. ఇంతకుముందు ఎన్నిసార్లు ఓటు వేసినా దాంతో సంబంధం లేకుండా, ఇప్పుడు ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. రాజ్యం నిర్వహించవలసిన ఈ బాధ్యతను పౌరులపైకి మళ్లించడం వల్ల, ముఖ్యంగా వివాహిత మహిళలు, వలసదారులు బీహార్‌లో మాదిరిగానే పెద్ద ఎత్తున ఓటు రహితులయ్యే ప్రమాదం ఉంది. "సాధారణ నివాసి" అనే అర్హతను కఠినంగా అర్థం చేసుకోవడం ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీస్తుందని న్యాయస్థానాలు గుర్తిస్తున్నాయి. బీహార్ విచారణల్లో, కోర్టు ఎస్ఐఆర్ అమలు ప్రక్రియపైనే దష్టి పెట్టి, నిజమైన ఓటర్ల రక్షణ బాధ్యతను బిఎల్ఓలు, పార్టీల ప్రతినిధులపై ఉంచింది. కానీ ఎన్యూమరేషన్ ఫారం విధానం రాజ్యాంగ ప్రమాణాలకు అనుగుణమా, కాదా అనే ప్రశ్నను పరిశీలించలేదు. అలాగే సవరించిన జాబితాల్లో కొనసాగుతున్న తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించలేదు.

సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్‌తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోకపోవడం విచారకరం. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే ఓటరు జాబితాలను "శుద్ధి" చేయడానికే ప్రాముఖ్యత ఇచ్చే విధానంపైనే మరింత గట్టిగా ముందుకు సాగడంతోనే వివాదాస్పదమైంది. బీహార్ విధానాన్నే 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలుకు పూనుకుంటున్న నేపథ్యంలో, కోర్టు ఇప్పుడు కేవలం విధానపరమైన పర్యవేక్షణను దాటి, ఈ ప్రక్రియ యొక్క రాజ్యాంగ మూలాలను పరిశీలించాలి. అత్యంత ముఖ్యమైనది ఏమిటంటే ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి కాకుండా, ఖచ్చితమైన నమోదు బాధ్యతను మళ్లీ ఇసిఐ పైనే ఉంచే స్పష్టమైన దిశానిర్దేశం చేయడం అవసరం. అంతేగాక వివిధ రాష్ట్రాల్లో గందరగోళానికి కారణమైన ఎస్ఐఆర్‌ను తక్షణం నిలిపివేయాలి.

మహనీయుని మాట

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు

-డా॥ బిఆర్ అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

విద్వేష ప్రచారంలో అస్సాం ప్రభుత్వం

విశ్లేషణ

అస్సాంలో బహు భార్యత్వం (పాలిగామి)ను నిషేధిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టింది. ముస్లింల్లో పురుషులు .. నల్గురు స్త్రీలను పెళ్లాడే అవకాశం ఉంది కనుక ఆ అవకాశాన్ని తొలగిస్తూ తాము చట్టం తెస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెప్పారు. ఆ రాష్ట్రంలోని అదివాసీల్లో కూడా పురుషులు ఒకరికంటే ఎక్కువ మంది స్త్రీలను పెళ్లాడుతారు. ఆదివాసిల్లోని ఆ ఆచారాన్ని తాము నిషేధించడం లేదని కూడా చెప్పారు. ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లాడిన వారికి ఈ బిల్లు ప్రకారం ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు, జరిమానా విధించవచ్చు. రెండోసారీ.. అదే తప్పు చేస్తే పదేళ్ల వరకు శిక్ష పడుతుంది. మొదటి భార్య బతికి ఉండి విడాకులు తీసుకోని వారికి ఈ చట్టం వర్తిస్తుంది. ఆ రాష్ట్ర శాసనసభలో బిజెపికి ఉన్న బలం వల్ల బిల్లు ఇట్టే చట్టంగా మారిపోతుంది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ల బెడదలేదు. యూనిఫాం సివిల్ కోడ్ పేర ముస్లిం పట్ల ద్వేష భావాన్ని సజీవంగా ఉంచడానికి బిజెపి ఒక్కొక్కటిగా ఇలాంటి చట్టాలను తెస్తోంది. అయితే చట్టాల ఆవశ్యకతను తెలియ చేసే డేటా మాత్రం బిజెపి ప్రభుత్వాల దగ్గర లేదు. ముస్లింలపై విద్వేషం చిమ్మే ఏ పనికైనా బిజెపికి డేటా అక్కర్లేదు. ఏ డేటాతోనూ ఆ పార్టీకి, ప్రభుత్వాలకు పనిలేదు.

ఎస్. వినయకుమార్

సాధారణంగా ఒక బిల్లును చట్టసభల్లో పెట్టినప్పుడు ప్రభుత్వాలు బిల్లు ఆవశ్యకతను వివరిస్తాయి. కానీ అస్సాం ప్రభుత్వం ఎలాంటి డేటానూ సభ ముందు, తద్వారా ప్రజల ముందు ఉంచలేదు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా వాకౌట్ చేశాయి కూడా. బహు భార్యత్వాన్ని నిషేధిస్తే తప్పేమిటని చాలామంది ప్రశ్నిస్తారు. నిజమే నిషేధం విధించడంలో తప్పులేదు. తప్పల్లా బిజెపి ఉద్దేశంలోనే ఉంది. దానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంటే కనీసం అస్సాం రాష్ట్రంలోనైనా ఎంతమంది ఒకరికంటే ఎక్కువ మందిని పెళ్లాడుతున్నారు. అలా పెళ్లాడుతున్న వారిలో ఏ మతం వారు, ఏ కులంవారు, ఏ తెగవారు ఎంతమంది ఉన్నారు అన్న వివరాలు సేకరించి ఉండేది.

కొద్దికాలం క్రితం సిఎఎ, ఎన్ఆర్‌సిల పేర అస్సాంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్వేష ప్రచారానికి తలపడింది. ఆ సమయంలోనైనా బహుళ పెళ్లిళ్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం సేకరించి ఉండవచ్చు. కానీ ఆ పని చేయలేదు. ఏ విషయంలోనూ బిజెపి డేటా ఇవ్వదు. బట్ట కాల్చి మీద వేస్తుదంతే. వచ్చే ఏడాది అస్సాంలో జరుగనున్న ఎన్నికల దృష్ట్యా ముస్లింలపై మరో విద్వేష ప్రచారం ఇప్పుడు మొదలెట్టింది.

సాధారణంగా ఒక బిల్లును చట్టసభల్లో పెట్టినప్పుడు ప్రభుత్వాలు బిల్లు ఆవశ్యకతను వివరిస్తాయి. కానీ అస్సాం ప్రభుత్వం ఎలాంటి డేటానూ సభ ముందు, తద్వారా ప్రజల ముందు ఉంచలేదు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా వాకౌట్ చేశాయి కూడా. బహు భార్యత్వాన్ని నిషేధిస్తే తప్పేమిటని చాలామంది ప్రశ్నిస్తారు. నిజమే నిషేధం విధించడంలో తప్పులేదు. తప్పల్లా బిజెపి ఉద్దేశంలోనే ఉంది. దానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంటే కనీసం అస్సాం రాష్ట్రంలోనైనా ఎంతమంది ఒకరికంటే ఎక్కువ మందిని పెళ్లాడుతున్నారు. అలా పెళ్లాడుతున్న వారిలో ఏ మతం వారు, ఏ కులంవారు, ఏ తెగవారు ఎంతమంది ఉన్నారు అన్న వివరాలు సేకరించి ఉండేది.

ముస్లింలు, క్రైస్తవులపై విద్వేష ప్రచారం సాగించడం బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల రాజకీయ వ్యూహంలో భాగం. హిందూ ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకోవడానికి మాత్రమే బిజెపి ఆ పని చేయడం లేదు. ప్రజల దృష్టిని మత విద్వేషం వైపు మళ్లించి బడా కంపెనీలకు ప్రజాధనాన్ని దోచి పెట్టడం , స్త్రీలపై అణిచివేతను కొనసాగించడం, వర్ణవ్యవస్థను, మనుస్మృతిని సంరక్షించడం వంటి పనులను అది సునాయాసంగా చేసుకెళ్లడానికి అనుసరించే ఎత్తుగడ అది.

2019లో కేంద్రంలోని మోడి ప్రభుత్వం ట్రిపుల్ తలాఖ్ విడాకుల ఆచారాన్ని నిషేధిస్తూ చట్టం చేసింది. అప్పుడు కూడా ప్రభుత్వం దగ్గర డేటా లేదు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుండి 2025 వరకు నమోదైన ట్రిపుల్ తలాక్ కేసులెన్నో తెలపమని సుప్రీం కోర్టు కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కేంద్రం ఆ డేటాను సుప్రీంకోర్టు ముందుంచలేక పోయింది. ఎందుకంటే ముస్లింలను దోషులుగా నిలబెట్టడం తప్ప వారిలో వెనుకబడిన, కాలదోషం పట్టిన ఆచారాలను సంస్కరించే ఉద్దేశం బిజెపి ప్రభుత్వాలకు ఏ కోశాన ఉండదు కనుక.

ఇమారత్ ఏ షరియా, ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఉర్దూ సాంస్కృతిక వేదికల్లోకి వాటికి సంబంధంలేని వ్యక్తులను బిజెపి ప్రభుత్వం జొప్పిస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్త్రీలను వంటింటికి, సంతానోత్పత్తికి పరిమితం చేయాలని సంఘీయులు పలుసార్లు బహిరంగంగానే చెప్తుంటారు. మహిళా రిజర్వేషన్ బిల్లును బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్పటికీ దాన్ని అమలు చేసే చిత్తశుద్ధి లేదు. ఈ నేపధ్యంలోనే కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను మోడి ప్రభుత్వం చల్లగా అమల్లోకి తెచ్చింది. పిఎఫ్ పెన్షన్ ఫండ్‌లో కోట్లాను కోట్లు మగ్గుతున్నా పెన్షన్‌దార్ల పెన్షన్‌ను అది పెంచదు. పిఎఫ్ పెన్షన్‌దారుల్లో హిందువులే కదా అత్యధికంగా ఉండేది. అయినా వేయి, రెండువేల రూపాయల పెన్షన్‌తో వారు బతుకులు ఈడ్చాల్సిందేనని చెప్తోంది.

ముస్లింలపై తమ విద్వేష ప్రచారంలో భాగంగా రాజ్యాంగ బద్ధ సంస్థల్లో తన అనుయాయిలను బిజెపి అక్రమంగా నియమిస్తోంది. లేదా వాటి స్వతంత్రతను నాశనం చేసి క్రమంగా తన చెప్పుచేతుల్లోకి తీసుకొంటోంది ఈ క్రమంలో రాజ్యాంగపరమైన, చట్టపరమైన నిబంధనలను, విలువలను గాలికొదిలేస్తున్న పరిస్థితి ఎదురవుతోంది. సిబిఐ డైరెక్టర్ పదవికి ఒక అధికారిని ఎంపిక చేయాల్సి వచ్చినప్పుడు మోడి ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో తేటతెల్లం అయింది. ముస్లిం సంస్థలను కూడా ప్రభుత్వం అదే స్థితికి దిగజార్చగలిగింది.

ఇక మీడియా రంగానికి వస్తే ఒకనాటి స్వేచ్ఛ, నేడు మీడియాకు లేకుండా పోయింది. జర్నలిస్టులను మీడియా యజమానుల దయాదాక్షిణ్యాలకు వదలి యాజమాన్యాల నుండి మోడి సర్కార్ అదనపు ప్రాపకం సాధించింది. నాలుగు కార్మిక కోడ్‌లతో వర్కింగ్ జర్నలిస్టు యాక్టును, నాన్ జర్నలిస్టులకు కూడా రక్షణ కల్పించే పారిశ్రామిక వివాదాల చట్టం, తదితర రక్షణ చట్టాలను, వేతన బోర్డును లాగి పారేసింది. జర్నలిస్టులను, నాన్ జర్నలిస్టు ఉద్యోగులను యాజమాన్యాల కాళ్ల దగ్గర కట్టి పడేసింది. ఒకనాడు పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడానికి ఉద్యమాలు సాగించి ప్రభుత్వాల మెడలు వంచిన జర్నలిస్టులు నేడు నిస్సహాయులై అనాథలుగా మిగిలారు. ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లోని జర్నలిస్టుల గురించే ప్రజలకు తెలుసు కాని నిజానికి ఆచరణలో మోడి ప్రభుత్వం జర్నలిజాన్ని చంపేసింది. నిజమైన జర్నలిస్టులను ప్రధాన మీడియా నుండి దూరంగా తరిమేసింది.

మేధావుల్లోనూ బిజెపి తన వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. కమ్యూనిస్టులను కుహనా సెక్యులరిస్టుగా చూపెట్టిన బిజెపి, తనను ప్రశ్నించే మేధావులకు అర్బన్ నక్సలైట్ అన్న ముద్రను తగిలించి వారిని ప్రజల దృష్టి నుండి దూరం చేస్తోంది. ఒకనాడు సందేశాత్మక అభ్యుదయ సినిమాలు తీసిన దర్శకులు, నిర్మాతలు, రచయితలు సినిమా రంగంలో నేడు ఒంటరి పాలయ్యారు. ప్రముఖ హిందీ దర్శకుడు మహేశ్ భట్ నేటి సినిమా రంగం గురించి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై అసమ్మతి తెలియ చేసే దర్శకులను, రచయితలను పక్కకు పెట్టారని చెప్పారు. రచయితలు స్వేచ్ఛగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై రాయడానికి బదులు, సెన్సార్ షిప్‌కు వేధింపులకు ముందుగానే భయపడి ఆ పరిధుల్లోనే కథలు రాస్తున్నారు. దేశ సమస్యలపై సినిమాలు తీద్దామంటే, మీ ఆలోచనలను కవితలుగా రాసుకోండి, పుస్తకాలుగా రాసుకోండి తప్ప వాటిపై సినిమాలు వద్దని నిర్మాతలు చెప్తున్నారట. ముస్లింలపై చేస్తున్న దుష్ప్రచారంలో భాగంగా బిజెపి తన మద్ధతుదార్లను ఉపయోగించి కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీస్ వంటి పలు సినిమాలను నిర్మించింది. వాటికి స్వయంగా ప్రధాని ప్రచారం చేసి పెట్టారు. అయితే అతిపెద్దగా ప్రజలను ఆకట్టుకోలేక పోయాయి.

ప్రధాని ఇటీవల అయోధ్య రామమందిరంలో ధర్మధ్వజ్ (మతజెండా)ను ఎగరేశారు. 190 ఏళ్ల క్రితం లార్డ్ మెకాలే రూపొందించిన మానసిక బానిసత్వపు నిబంధనల నుండి భారతదేశం నేడు బయట పడిందని ఆ సందర్భంగా చెప్పారు. మెకాలేకు, ధర్మధ్వజ్‌కు, మానసిక బానిసత్వానికి సంబంధం ఏమిటో మోడికే తెలియాలి. ప్రతి అంశాన్ని మతానికి జోడించే ప్రయత్నం అది. బానిసత్వం నుండి, మానసిక బానిసత్వం నుండి భారతీయులు ఏమాత్రమైనా బయటపడి ఉంటే అది దేశవిదేశాల్లో సాగిన ఉద్యమాల వల్ల భారత రాజ్యాంగం వల్ల మాత్రమే. ఈ సందర్భంగా న్యాయస్థానాల తీరును చూద్దాం. విద్వేష ప్రసంగాలను నియంత్రించడానికి ఒక చట్టం కావాలని తాము కోరడం లేదని సుప్రీం కోర్టు ఒక విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. ప్రతి విద్వేష ప్రసంగాన్ని నియత్రించే పని కూడా న్యాయస్థానం చేయలేదని పేర్కొంది. నిజమే ప్రతి విద్వేష ప్రసంగాన్ని పరికించడం కోర్టులు చేయలేవు. కానీ రాజ్యాంగబద్ధ స్థానాల్లో ఉన్న వారి విద్వేష ప్రసంగాలను కూడా పరికించకపోతే ఎలా? వివిధ హక్కులపై నిషేధం విధిస్తూ చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలు విద్వేష ప్రసంగాలను అరికట్టే చర్యలు మాత్రం చేపట్టవు. ఈ విషయంలో కోర్టులూ చేతులెత్తేస్తే పౌరుల పరిస్థితి ఏమిటి?

చాలాకాలం తర్వాత బిజెపి, ప్రభుత్వం చివరకు కులగణనకు అంగీకరించింది. 2027లో జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన చేపడ్తామని ప్రకటించింది. అయితే కులగణన వల్ల ప్రజల్లో చీలిక రాకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. చాలామందిలో ఆ భావన ఉండవచ్చు కూడా. కులవ్యవస్థ లక్ష్యమే శ్రమజీవులను విడదీయడం కదా? అలాంటప్పుడు కులగణన వల్ల ప్రజల్లో చీలిక వస్తుందన్న భావనను అత్యున్నత స్థానంలో ఉన్నవారు కూడా వ్యక్తం చేయడం విస్మయం కల్గిస్తుంది.

(రచయిత ప్రజాశక్తి పూర్వ సంపాదకులు)

★

పాలస్తీనాకు సంఘీభావ వెల్లువ

సందర్భం

1947 నవంబర్ 29న ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏటా నవంబర్ 29ని ప్రపంచ దేశాలు "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" పాటించాలని 1978లో సూచించింది. పాలస్తీనా భూభాగంపై చట్టవిరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడమైంది. గత ఏడు దశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది.

(నేడు అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం సందర్భంగా)

1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలని ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజాను నేలమట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగా జరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏళ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాధుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిల్ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం చూసి ప్రపంచం నివ్వెరపోయింది.

ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగా జరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏళ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాధుడే కరువైన దుస్థితి ఏర్పడింది.

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిల్ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్క లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండా పోయింది. శరణార్థులకు చేయూతనిచ్చిన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనా ప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసి బాధపడని వారు లేరు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తి ఇజ్రాయిల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ఐరాస తన సత్తా చాటాలి. శాశ్వత శాంతి స్థాపనకు ఐరాసతో పాటు అగ్ర రాజ్యాలు కూడా నడుం బిగించాలని కోరుకుందాం.

-బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

★

కవిత్వం

సత్య కేతనం..

ఎన్నో ఆవేదనలు
మరెన్నో ఆక్రందనలు
దేవుడుంటే మాత్రం
ఉత్సవాలలో
ఉయ్యాలలూగుతాడు
ధ్వజారోహణంలో ఊరేగుతాడు
ధ్యానముద్రలో మౌనం
వహిస్తాడు

మోడుబారిన చెట్టు గుండెలో
భయకంపితంగా
కరువునేల శాపాలు
ప్రతిధ్వనిస్తున్నప్పుడు
ఎండ దాటికి కళ్ళు బైర్లు కమ్మి
ప్రకృతిఆత్మ పిట్టగా
నేలరాలినప్పుడు
పాల కోసం ఏడ్చి ఏడ్చి
అనాధ శిశువు
సొమ్మసిల్లినప్పుడు

అవతారాన్ని ధరించమను
అడుగు అడుగులో
వందనాలు
సమర్పించుకుంటాను
ఆగమేఘాల మీద అంజలి
ఘటిస్తాను

మిథ్యావాదాన్ని అన్యాపదేశంగా
మోస్తోంది దేశం.
పురాణ కాలక్షేపాలతో ముక్తిని
ప్రసాదిస్తోంది
మతం
లేకుంటే
నాకు కొన్ని మహిమలివ్వండి
అరచేతిలో విభూది కాదు
అమృతాన్ని సృష్టిస్తాను
అలుముకున్న మంటలు
ఆరిపోయేలా
వానధార కురిపిస్తాను

మృత్యుమహిషి
లోహపుగంటల్ని
ఆయువు రాగాలతో
ఆవహిస్తాను
జాలికళ్ళతో సాయం చేసే ప్రతి
మనిషి
దైవాంశ సంభూతుడేనని
సేవాభారతాన్ని అష్టమవేదంగా
ప్రచురిస్తాను
కన్నీళ్లు మిగిల్చుకున్న
మనుషుల్ని
స్వర్గారోహణ పర్వందాకా
సిఫారసు చేస్తాను
నామాల ఉచ్చారణతో కాదు
మంత్రపుష్పాలతో కాదు
రథం నడిపైనా మంచిని
గెలిపించాలనే
యుద్ధపర్వపు ఆశయాలతో
అబద్ధపు మకిలి పట్టిన
సమూహాల నడుమ
సత్యకేతనమై జ్వలిస్తాను.....

-సురేష్,
9966321122

చదువుకుందాం !

చదువుకుందాం
చరవాణికి దూరంగా ఉందాం
చరవాణి కాదది
చెరవాణి చెడువాణి
ప్రాణాలతో చెలగాటల వాణి
మంచికి చెడుగుడు వాణి
పేరులో సరస్వతి
తీరులో నసరస్వతి
బాలలకు పురుషులకు
వోణి ఈ వాణి
కళ్ళకు గంతలు
కలలకు చిల్లు
ఈ శాడిస్ట్ వాణి
నిద్రుండదు, సుఖముండదు
సర్వం స్వాహా చేస్తుంది
మన పద్దును, పొద్దును
కొల్లగొడుతుంది
ఈ వాణి వాయు వేణి

భావతరంగ పూబోణి
హదయంతర్వాణి
నేటి ప్రపంచపు రాణి
విపణిలో కాసుల పంట
పండిస్తున్న మాగాణి
మాయలో ఇంద్రాణి
వీడియో గేముల పేరుతో
కుటుంబాల్లో హాహాకారాలు
అర్తనాదాలు, ఆక్రందనలు,
పెడబొబ్బలు, రోదనలు
మిగుల్చుతున్న శ్రీవాణి
ప్రపంచాన్ని కళ్ళకు కడుతున్న
నట కౌశలవాణి

"వల"పుకారుల చెలి
పుకారుల మెలి, ఉలి
దీనిలో నిండా మునిగినోళ్ల ఉరి
మెదడే ఈ చెలి బరి

మేధస్సు తింటున్న నెచ్చెలి
అక్రమ మార్గాల కౌగిలి
చీకటి రాజ్యాన జాబిలి
పిడికిటి సంసారాన్ని
సంస్కారాన్ని సమాజ వాకిట
ఉంచిన చిన్నది
ఎన్నో చీకటి కోణాల కన్నది
విపణి పనుల పెన్నిధి
రవి కిరణం దూరని చోట
దూరే కాంతి పుంజం
చీకటి దొరల కాంతి కి"రణం"
"చే"రవాణి, చెర వాణితో
నిత్యం రణం రణం
సమాజానికి ఇది మానని
వ్రణం వ్రణం వ్రణం
మేలుకోకుంటే నాగరికత
మా "రణం"
చెడు వాణితో.. చెర వాణితో ...

రాళ్లబండి సంగం నాయుడు
నెల్లిమర్ల,
9490935258

దొడ్డిదారిన ధాన్యం కొనుగోలు!

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ధాన్యం కొనుగోలు విషయంలో ఈసారి కొంతమంది మిల్లర్లు కొత్త దారులు వెతుక్కున్నారు. తూకంలో అదనంగా ధాన్యం తీసుకోవడం, మద్దతు ధర కంటే తక్కువ రేటు చెల్లించడం వంటి పద్ధతులకు స్వస్తి చెప్పి అనధికారికంగా కొనుగోలుకు తెర తీశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకముందే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేశారు. సారవకోట, జలుమూరు మండలాల్లో కొనసాగుతున్న ఈ వ్యవహారంపై కొందరు మిల్లర్లు ఫిర్యాదు చేయడంతో బట్టబయలైంది. రెండు మండలాల్లో కలిపి సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అనధికారికంగా కొనుగోలు చేసినట్లు సమాచారం. వీరెవరూ బ్యాంకు గ్యారంటీ (బిజి)లు సమర్పించలేదని తెలుస్తోంది. వారం రోజుల కిందట బిజిల ప్రక్రియ మొదలైన తర్వాత ఇప్పటికీ ఆ రెండు మండలాల్లో పూర్తిగా బిజిలు చెల్లించలేదు. సారవకోటలో 15 మిల్లులు ఉండగా, ఇప్పటివరకు 11 మంది మిల్లర్లు బిజిలు చెల్లించారు. జలుమూరు మండలంలో ఆరు మిల్లులు ఉండగా, ముగ్గురు బిజిలు చెల్లించారు. అయితే బిజిలు ఇవ్వకముందే ధాన్యం కొనుగోలు చక్కబెట్టినట్టు తెలిసింది. ఆ రెండు మండలాల్లో అక్టోబర్ చివరి వారంలోనే పంట చేతికొచ్చేయడంతో రైతుల నుంచి అనధికారికంగా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకముందే ధాన్యం కొనుగోలు చేయడం, కొంతమంది మిల్లర ధన దాహమే కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొంటే రైతులకు బస్తాకు (80 కేజీలు) సాధారణ రకానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రూ.1895 చెల్లించాల్సి ఉంటుంది. రైతుల నుంచి మాత్రం ఒక్కో చోట ఒక్కో రేటు చెల్లించి ధాన్యం తీసుకున్నట్లు తెలిసింది. కనిష్ఠంగా రూ.1300 నుంచి గరిష్ఠంగా రూ.1400 చెల్లించినట్లు సమాచారం. అదీగాక కొనుగోలు కేంద్రం ద్వారా తీసుకున్న ధాన్యం కచ్చితంగా 80 కేజీలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. తమకు గిట్టుబాటు కావడం లేదంటూ అదనంగా నాలుగు నుంచి ఐదు కేజీల వరకు అదనంగా ధాన్యం తీసుకుంటున్న పరిస్థితి ప్రతి ఖరీఫ్‌లో జరుగుతుండే. దానిపై అధికారులు మిల్లర్లకు గట్టిగా హెచ్చరించడం వంటి సమస్యలూ ఉన్నాయి. వీటి నుంచి బయట పడేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మరోవైపు ధాన్యం మర ఆడించేందుకు మిల్లులకు అధికారులు కొంతమేర లక్ష్యం నిర్ణయించారు. ఆ ధాన్యంతో పాటు వీరు అనధికారికంగా కొనుగోలు చేసిన ధాన్యంతో మరింత లాభాలు గడించవచ్చున్న ఆశతోనే కొంతమంది మిల్లర్లు కక్కుర్తి పడ్డారన్న చర్చ నడుస్తోంది.

SURNAME CHANGE

I, **KANDAMURU PADMAVATHI**, W/o. Subrahmanyam, R/o H.No. 2-138, Kandamuru Vari Veedhi, Vijayawada (Rural) Ramavarappadu, Krishna, Andhra Pradesh-521108, now changed my name from **KNADAMURI PADMAVATHI** to **KANDAMURU PADMAVATHI** for all purpose.

SURNAME CHANGE

I, **KANDAMURU SUBRAHMANYAM** S/o. SUBBA RAJU, R/o H.No. 3-109, Lakshmi Sai Nilayam, Kandamuru vari Street, Ramavarappadu, Vijayawada Rural, Krishna, Andhra Pradesh-521108, now changed my surname from **KANDAMURI SUBRAHMANYAM** to **KANDAMURU SUBRAHMANYAM** for all purpose.

జిల్లా, ప్రాంతీయ ఆస్పత్రులకు పరికరాలు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వినికిడి లోపం కలిగిన వారికి వైద్య సేవల్ని మరింత చేరువ చేసేందుకు రాష్ట్రంలో 63 ప్రభుత్వ వైద్యశాలల్లో కొత్తగా బెరా (బిఇఆర్ఎ) పరికరాలను రూ.15.11 కోట్ల వ్యయంతో సమకూర్చనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం బోధనాస్పత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ పరికరాలను తొలిసారి 9 జిల్లా ఆస్పత్రుల్లోనూ, 54 ప్రాంతీయ ఆస్పత్రుల్లోనూ అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెరా పరికరాలతో వినికిడి లోపం ఉన్న బాధితులకు సూక్ష్మ స్థాయిలో ఎంత మేరకు ఉందో వైద్యులు గుర్తించేందుకు సులువు అవుతుందని వెల్లడించారు. దీనికి అనుగుణంగా అందించే చికిత్స వల్ల రోగులకు వినికిడి లోపం మరింత పెరగకుండా ఉంటుందని తెలిపారు. 63 ఆస్పత్రుల్లో 2 నుంచి 3 నెలల్లో ఈ పరికరాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. బెరా పరికరం, ఇతర సౌకర్యాల కల్పనకు రూ.26 లక్షల నుంచి రూ.32 లక్షల వరకూ ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాటు

గొండియా, రాంచీ : మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గోండియా జిల్లాలోని దారేక్ష పోలీస్‌స్టేషన్‌లో మావోయిస్టు కీలక నేత, ఎంఎంసి (మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ ఎలియాస్ వికాస్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. అనంత్‌తో సహా 11 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. అనంత్‌పై ఐదు రాష్ట్రాల్లో కలిపి రూ.కోటి రివార్డు ఉంది. లొంగిపోయిన వారిలో ఎంఎంసి ఇన్‌ఛార్జి, విస్తార్ మూడో ప్లటూన్ కమాండర్ సురేంద్ర ఎలియాస్ మద్వి సీమ సైతం ఉన్నారు. ఆయనపై రూ.60 లక్షల రివార్డు ఉంది. లొంగిపోయిన మొత్తం 11 మంది మావోయిస్టుల పేరుపై మూడురాష్ట్రాల్లో మొత్తం రూ.2 కోట్ల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జనవరి 1న ఆయుధాలు విడిచి లొంగిపోతామని, ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని అనంత్ పేరిట గురువారం లేఖ విడుదలైంది. 24 గంటలు కాకముందే 10 మందితో కలిసి ఆయన లొంగిపోవడం గమనార్హం. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని, మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముందుగా విడుదల చేసిన లేఖలో అనంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో 10 మంది

ఛత్తీస్‌గఢ్‌లో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు చైతూ అలియాస్ శ్యామ్ దాదా సహా పది మంది మావోయిస్టులు సుఖ్మాలో జిల్లా పోలీసు అధికారుల ఎదుట శుక్రవారం లొంగిపోయారు. శ్యామ్ దాదాపై రూ.25 లక్షల రివార్డు ఉంది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టేందుకు 2013లో జరిగిన దాడిలో శ్యామ్ దాదా మాస్టర్‌మైండ్ అని పోలీసులు చెబుతున్నారు. సిపిఐ (మావోయిస్టు) దర్భా డివిజన్‌కు కొన్నేళ్ల పాటు శ్యామ్ దాదా నేతృత్వం వహించారు. శ్యామ్ దాదాతోపాటు డివిజనల్ కమిటీ మెంబర్ సరోజ్ అలియాస్ ఊర్మిళ (రూ.8 లక్షల రివార్డు), ఏరియా కమిటీ మెంబర్లు భూపేష్ అలియాస్ సహాయక్ రామ్, ప్రకాశ్, కమలేష్ అలియాస్ ఝిత్రూ, జనని అలియాస్ రైమతి కశ్యప్, సంతోష్ అలియాస్ సన్నూ, నవీన్, పార్టీ మెంబర్లు రామ్‌షీలా, జయంతి కశ్యప్ ఆయుధాలను విడిచిపెట్టి భద్రతా దళాల ముందు లొంగిపోయారు. వీరిపై మొత్తం రూ.65 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.

పోక్సో కేసులో మూడేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-కంటోన్మెంట్ (విజయనగరం)

విజయనగరం జిల్లా మహిళా పోలీసు స్టేషను 2025లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరానికి చెందిన వడిమజ్జి రవి (49)కు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.మూడు వేలు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.50 వేలు మంజూరు చేస్తూ విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె..నాగమణి శుక్రవారం తీర్పు వెల్లడించారని ఎస్‌పి ఎఆర్. దామోదర్ తెలిపారు. నగరంలోని అద్దెపల్లివారి వీధిలో నివాసం ఉంటున్న వడిమజ్జి రవి అదే వీధికి చెందిన ఒక బాలిక (13)పై లైంగిక దాడికి పాల్పడినట్లుగా ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి మహిళా పోలీసు స్టేషను కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలి

- జాయింట్ కలెక్టర్‌కు ప్రజా సంఘాలు వినతి

ప్రజాశక్తి - పార్వతీపురం

మక్కువ మండలం దుగ్గేరు వద్ద ఏర్పాటు చేయనున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, తదితర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు కొల్లి గంగునాయుడు, కె.రామస్వామి, ఎన్‌వై నాయుడు మాట్లాడుతూ... పీసా చట్టానికి విరుద్ధంగా అనుమతులు పొందిన చింత ఎనర్జీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్ట అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పవర్ ప్రాజెక్టు వల్ల గిరిజనుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఒక టిఎంసి నీటిని చట్టవిరుద్ధంగా కేటాయించారని విమర్శించారు. ప్రజలకు ఈ ప్రాజెక్టు వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

మంత్రి సంధ్యారాణి పిఎపై కేసు నమోదు

ప్రజాశక్తి - సాలూరు

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి పిఎ సతీష్‌పై స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గురువారం సాయంత్రం మహిళా సంఘాలతో కలిసి ఒంటరి మహిళా ఉద్యోగి ఎఎస్‌పి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. కారుణ్య నియామకంలో భాగంగా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.ఐదు లక్షలు తీసుకున్నారని, లైంగికంగా వేధించారని సతీష్‌పై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా మంత్రి కుమారుడు కూడా వాట్సాప్ మెసేజ్ ద్వారా వేధించారని ఆమె ఆరోపించారు. సతీష్ పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా పిఎ సతీష్ శుక్రవారం తన పోస్ట్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను మంత్రి సంధ్యారాణికి పంపించారు.

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
గవర్నర్‌పేట బ్రాంచ్ (సోల్-151), ఫోన్: 0866-6670485, Email: ibkl0000151@idbi.co.in, www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

స్థిరాస్తి అమ్మకం ప్రకటన అనుబంధము-IV-A (రూల్ 8(6) ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. ... దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికనశ్రీ కంచర్ల నాగ రవి చంద్రశేఖర్ & శ్రీమతి కంచర్ల అనురాధ & శ్రీ కంచర్ల రాజేశ్వరరావుల నుండి రావలసిన బకాయి మొత్తము ది.18-11-2025 నాటికి రూ.35,71,757/- (అక్షరాల ముప్పైఐదు లక్షల డెబ్బైఒక్క వేల ఏడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. రిజర్వు ధర మరియు ఇఎండి డిపాజిట్ వివరములు ఈ క్రింది విధంగా.

స్థిరాస్థి వివరములు:
గుంటూరు, శ్రీనివాసరావు తోట, డి.నెం.25-17-361 నందు అసెస్‌మెంట్ నెం.36162, బ్లాక్ నెం.18, పాత వార్డు నెం.17, కొత్త వార్డు నెం.22, టి.యస్ నెం.518 నందు గల 75.00 చ॥గ॥లు లేదా 62.71 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందులో పెంకుటిల్లు మరియు ప్రతిపాదిత నిర్మాణములకు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: తూర్పు:** సోమవరపు సీతారామయ్య యొక్క ఆస్తి, **పడమర:** కలపాల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** కంచెర్ల శివరాజ్యలక్ష్మి యొక్క ఆస్తి, **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు.
అక్కడ ఉన్న అన్ని నిర్మాణములు మరియు భూమికి అనుసంధానించబడిన లేదా భూమికి అనుసంధానించబడిన దేనికైనా శాశ్వతంగా కట్టుబడియున్న అన్ని వస్తువులతో సహా.

రిజర్వుధర	ధరావత్తు సొమ్ము	ఇ-వేలం తేది
రూ. 35,61,075/-	రూ. 3,56,110/-	30-12-2025

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా https://www.idbibank.in/index.aspx నందు పొందుపరచబడిన లింక్‌ను సంప్రదించగలరు.
తేది : 28-11-2025, ప్రదేశం : విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్,

ORIX
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో ఒయాస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పేరుగలది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ప్రత్యామ్నాయం)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))

[Notice text — small print] ... **ఆస్తి వివరణ** ... నం.11-317/1తో ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సదరు ఆస్తి సరిహద్దులు: **ఉత్తరం:** 30అ.ల వెడల్పు రోడ్డు 29'-0", **దక్షిణం:** జె. శర్మ ఆస్తి 29'-0", **తూర్పు:** ఎం. కోదండ రామయ్య ఆస్తి 63'-0", **పడమర:** ఎం. వేంకటేశ్వర రావు ఆస్తి ప్లాట్ నం.599, 63'-0".
తేది: 25.11.2025 ఎల్ఎఎన్: LN0000000014505. ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్.
మీ విధేయుడు, అధీకృత అధికారి, ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179, యూనిట్ నం.301 నుండి 315, 3 వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై- 400093.

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A (పాతది)W/638A (కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖా కార్యాలయాలు ఉన్నాయి, ... [Small-print notice and table: రుణగ్రహీత/సహా-రుణగ్రహీతల పేరు/ఎల్ఎఎన్/శాఖ | సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అసెట్ వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం] ... ప్రదేశం: విజయవాడ, తేది: 29.11.2025 సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు** ... ప్రదేశం: అంధ్రప్రదేశ్, తేది: 29.11.2025 సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, లోన్ సెంటర్ గ్రౌండ్ ఫ్లోర్/16-6-238/2 వ వీధి శ్రీనిమాస అగ్రహారం నెల్లూరు-524001

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరయు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ (3)తో).
... పైన పేర్కొన్న వ్యక్తి/లు మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని భవిష్యత్తులో వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులతో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఈ నోటీసు ప్రకారం పైన పేర్కొన్న ఖర్చులు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల కింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. ఈ నోటీసు ఏదైనా ఇతర చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమని భావించే ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంకు హక్కుకు ఎటువంటి భంగం కలిగించదు.
తేది : 29.11.2025 ప్రదేశం : ఆంధ్రప్రదేశ్. సం/- అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

Chola — Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ : చోల క్రెస్ట్, సి 54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, టి.ఎన్.
ఇ-వేలం అమ్మకపు నోటీసు (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)
సెక్యూర్టీ ఇంట్రస్ట్ (అమలు) నియమాలు 2002 లోని నియమం 8(6) మరియు 9(1) కింద జారీ చేయబడిన స్థిరాస్తుల అమ్మకపు నోటీసు.
... https://www.cholamandalam.com & www.auctionfocus.in లో అందించిన లింక్‌ను చూడండి.
... తేదీ : 28.11.2025 స్థలం : ఎన్.టి.ఆర్ / గుంటూరు, ఆంధ్రప్రదేశ్. సం/- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ CIN: L65920MH1994PLC080618
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (డబ్ల్యు), ముంబై-400013. వెబ్‌సైట్: www.hdfcbank.com
బ్రాంచ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, నెం.40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్, విజయవాడ.
అమ్మకపు బ్రహిరంగ ప్రకటన ఖాతా/మొత్తం యొక్క ఆస్తుల వివరాల వివరణ - SARFAESI చట్టం, 2002 యొక్క రూల్ 9(1)తో చదవబడు రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన
... ప్రదేశం: విజయవాడ, తేదీ: 26-11-2025 సం/- (శ్రీ రాజా అనుమోలు) అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

కల్తీ నెయ్యి కేసులో 'నార్కో అనాలసిస్'కు సిద్ధమా?

• వైవి సుబ్బారెడ్డికి టిడిపి నేత వర్ల ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)కి సరఫరా అయిన కల్తీ నెయ్యి కేసులో 'లైవ్ డిటెక్షన్ టెస్ట్'కు సిద్ధమన్న వైవి సుబ్బారెడ్డి నిజాయతీ ఉంటే నార్కో అనాలసిస్ టెస్ట్‌కు సిద్ధం కావాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిటిడి మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి తెరచాటు దొంగలని విమర్శించారు. నార్కో అనాలసిస్‌కు వస్తే చిన్నప్పన్న సుబ్బారెడ్డికి, ఇతర పెద్దలకు ఎంతెంత వెళ్లిందో మొత్తం వ్యవహారం వెనుక ఉన్న పరిస్థితులు బయటపడతాయని అన్నారు. సిఐడి అడిగినా వైవి సుబ్బారెడ్డి తన బ్యాంకు ఖాతా వివరాలు ఎందుకు ఇవ్వలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ముద్దాయిగా ఉన్న వ్యక్తి ఇచ్చిన ఆస్తుల బహుమతిని అత్యంత వేగంగా, రహస్యంగా ఆమోదించడానికి గల కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)

4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం" ద్వారా ది.30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ప్రతి ఆస్తికి సంబంధించిన రిజర్వుధర, ధరావత్తు మొత్తము వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నవి, మరియు ఆస్తి రిజర్వు ధర కంటే తక్కువకు అమ్మబడదు.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-12-2025 ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): 1. శ్రీమతి పెనుమెత్స అంజలి దేవి, భర్త: లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు (లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు యొక్క చట్టబద్ధమైన వారసులు), డి.నెం.2-42, పంచాయతి కార్యాలయం దగ్గర, వెలివేరు గ్రామం, ఉండి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534199, 2. శ్రీమతి పెనుమత్స విజయలక్ష్మి, (లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు యొక్క చట్టబద్ధమైన వారసులు), భర్త: పెనుమెత్స వెంకట భాస్కర రాజు, హెచ్.నెం.2-45, పంచాయతి కార్యాలయం దగ్గర, వెలివేరు గ్రామం, ఉండి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534199, 3. మాస్టర్ పెనుమెత్స చైతన్య సాత్విక్ వర్మ, తండ్రి: లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు, (లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు యొక్క చట్టబద్ధమైన వారసులు) హెచ్.నెం.2-45, పంచాయతి కార్యాలయం దగ్గర, వెలివేరు గ్రామం, ఉండి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534199, 4. కుమారి పెనుమెత్స సహర్ష, తండ్రి: లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు, (లేటు పెనుమెత్స ప్రసాద్ రాజు యొక్క చట్టబద్ధమైన వారసులు) హెచ్.నెం.2-45, పంచాయతి కార్యాలయం దగ్గర, వెలివేరు గ్రామం, ఉండి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534199.

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.30-09-2025 నాటికి రూ.36,80,759.50 పై॥ (అక్షరాల ముప్పైఆరు లక్షల యనభై వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మరియు పైసలు యాభై మాత్రమే) మరియు ది.30-09-2025 నుండి కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: షెడ్యూల్-ఎ: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి టౌన్‌లో విజయవాడ-గుంటూరు-తెనాలి-మంగళగిరి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అప్రూవ్డ్ యల్.పి.నెం.11/2005 లోని కొండపనేని టౌన్‌షిప్ నందు ఆర్.యస్.నెం.188, సమీప డి.నెం.11-563 లోని ప్లాట్ నెంబర్లు 172 మరియు 200 లోని మొత్తం 878.44 చ॥గ॥లు లేదా 734.46 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఏరియాకు చెందిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి హక్కుగా కలిగిన 67.38 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : లేఅవుట్ లోని 40 అ॥ల వెడల్పుగల రోడ్డు; దక్షిణం : సర్కారు డొంక రోడ్డు; పడమర : లేఅవుట్ లోని 40 అ॥ల వెడల్పుగల రోడ్డు; ఉత్తరం : ప్లాట్ నెం.174, 199 స్థలము.
షెడ్యూల్-బి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి టౌన్, కొండపనేని టౌన్‌షిప్, షెడ్యూలు-ఎ ఆస్తి లో పేర్కొన్న విస్తీర్ణములో నందు నిర్మించిన "నారాయణ క్లాసిక్ అపార్ట్‌మెంట్" గ్రౌండ్ ఫ్లోర్‌లో 1200 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, 300 చ॥అ॥ల కామన్ ఏరియా గల లేటు శ్రీ పెనుమెత్స ప్రసాదరాజుకు చెందిన ఫ్లాట్ నెం.101 అందులోని ఉమ్మడి వరండాలు, మెట్లు, ఉమ్మడి డ్రైనేజి, వాటర్ ట్యాంక్స్, డ్రైవ్ వే మొదలగువాటిలో సమాన హక్కులు గల ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికిహద్దులు : తూర్పు: శూన్యాకాశము, లిఫ్ట్ మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశము, పడమర: శూన్యాకాశము, ఉత్తరం: శూన్యాకాశము.

రిజర్వు ధర: రూ.25,07,500/- ధరావత్తు: రూ.2,50,750/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,075/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

ప్రదేశం : విజయవాడ, తేది : 28-11-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

यूनियन बैंक ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, UBI బిల్డింగ్, చంగల్‌రావుపేట, విశాఖపట్నం - 530001. ఫోన్ నెం.0891-2537792/82,
E-mail: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావాల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.30.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరంచిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు జారీ చేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డు ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ

ఇ-వేలం తేది మరియు సమయం : 30-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత: రిజిష్టర్డు ఆఫీస్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. ఇతర ఆఫీస్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. యూనిట్/వర్క్స్ (సొంతం): మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్.నెం.113, చేబ్రోలు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522212. 2) డైరెక్టర్ : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ వుమ్మనేని అబ్బయ్య, వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ వుమ్మనేని అబ్బయ్య, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 3) డైరెక్టర్ : శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 4) డైరెక్టర్ : శ్రీ కంద్రు సుబ్బారావు, తండ్రి : శ్రీ వీర రాఘవయ్య, 4-95, శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్ దగ్గర, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. వేరొక చిరునామా: శ్రీ కంద్రు సుబ్బారావు, తండ్రి : శ్రీ వీర రాఘవయ్య, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 5) హామీదారు : శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీ వుమ్మనేని రాజేష్, తండ్రి : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 6) హామీదారు : శ్రీ కె. గంగాధర రావు, తండ్రి : కందిమళ్ళ చౌదరి రావు, 26-23-8/3, చైతన్య నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530026. వేరొక చిరునామా: శ్రీ కె. గంగాధర రావు, తండ్రి: కందిమళ్ళ చౌదరి రావు, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 7) హామీదారు : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ వుమ్మనేని అబ్బయ్య, వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ వుమ్మనేని అబ్బయ్య, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 8) హామీదారు: శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, వుమ్మనేని సదన్, 50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీమతి వుమ్మనేని లలిత కుమారి, భర్త : శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 9) హామీదారు : శ్రీ కంద్రు సుబ్బారావు, తండ్రి : శ్రీ వీర రాఘవయ్య, 4-95, శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్ దగ్గర, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. వేరొక చిరునామా: శ్రీ కంద్రు సుబ్బారావు, తండ్రి : శ్రీ వీర రాఘవయ్య, కేరాఫ్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. 10) కార్పొరేట్ హామీదారు : మెస్సర్స్ గోదావరి టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్, 58-1-400/2, 2వ ఫ్లోర్, పి.ఎమ్.ఎల్. కాంప్లెక్స్, ఎన్.ఎ.డి. క్రాస్ రోడ్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 530027. 11) కార్పొరేట్ హామీదారు : రిజిష్టర్డు ఆఫీస్: మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.50-28-16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. యూనిట్ / వర్క్స్ : మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.22, సర్వే నెం.లు 35పి, 36పి, 37పి, 40పి & 42పి, APIIC-De-Notified ఏరియా, APSEZ, లాలం కోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం.

బకాయి మొత్తం : తేది.31.10.2025 నాటికి రూ.56,84,04,527/- (అక్షరాల యాభై ఆరు కోట్ల ఎనభై నాలుగు లక్షల నాలుగు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు: ఐటమ్-1: (ఫ్యాక్టరీ భూమి మరియు భవనం): (ఒరిజినల్ రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2779/2006, తేది.03.11.2006 ప్రకారం): సమాన తనఖాలో గల గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామ పంచాయితీ & మండలం, సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ కాలేజ్ రోడ్డు, చేబ్రోలు గ్రామం ఎస్.నెం.113/3, 113/4, 113/5 లోని కంపెనీ యొక్క భవనములు/సివిల్ వర్క్స్ మరియు ప్లాంట్ & మెషినరీ (సోలార్ ప్లాంట్ మినహాయించి) అక్కడ నిర్మించిన/అతికించి ఉన్న (స్పిన్నింగ్ మిల్ యూనిట్) ఎ.8.15 సెంట్లు విస్తీర్ణం గల సెమి అర్బన్ ఇండస్ట్రియల్ భూమి యావత్తు ఆస్తి మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరున కలదు. ఆస్తి హద్దులు (డాక్యుమెంట్స్ ప్రకారం): తూర్పు : సర్కార్ డొంక, హద్దు లింకులు 1002, దక్షిణం : వుమ్మనేని అబ్బయ్య గారి భూమి మరియు హద్దు లింకులు 813½, పడమర : వుమ్మనేని అబ్బయ్య గారి భూమి మరియు హద్దు లింకులు 1000, ఉత్తరం : సర్కార్ డొంక, హద్దు లింకులు 814.
ఐటమ్-2 (ప్లాంట్ & మెషినరీ - గ్రౌండ్ పై ఇన్‌స్టాల్ చేయబడినది): ప్లాంట్ & మెషినరీ - యూనిట్-1: 1. Blower Room-01, 2. Carding Machine - 02, 3. Braker Drawing - 01, 4. LAP Former - 01, 5. Comber - 01, 6. Finisher Drawing - 01, 7. Speed Frame - 01, 8. Ring Frame - 01, 9. Auto Corner - 01, 10. Electrical Installation - 01, 11. Testing Equipment - 02, 12. Utilities - 01. ప్లాంట్ & మెషినరీ - యూనిట్-2 : 1. Blower Room - 01, 2. Carding Machine-02, 3. Braker Drawing - 01, 4. LAP Former - 01, 5. Comber - 01, 6. Finisher Drawing - 01, 7. Speed Frame - 01, 8. Ring Frame - 01, 9. Auto Corner - 01, 10. Electrical Installation-01, 11. Testing Equipment - 02, 12. Utilities - 01. ప్లాంట్ & మెషినరీ - యూనిట్-3 : 1. Blower Room - 01, 2. Carding Machine - 02, 3. Braker Drawing - 01, 4. LAP Former - 01, 5. Comber - 01, 6. Finisher Drawing-01, 7. Speed Frame - 01, 8. Ring Frame - 01, 9. Auto Corner - 01, 10. Electrical Installation - 01, 11. Testing Equipment - 02, 12. Utilities- 01.
గమనిక : పైన పేర్కొన్న పరిమాణం సూచిక మరియు ఉప-భాగాలను కలిగి ఉన్న ప్రధాన సంస్థాపనను సూచిస్తుంది మరియు భౌతికంగా ధృవీకరించబడిన జాబితాలో తనిఖీ చేయాలి.

రిజర్వు ధర : రూ.54,00,00,000/- ధరావత్తు : రూ.5,40,00,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.54,00,000/-

తనఖా ఆస్తి-2: (1. ఒరిజినల్ రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4852/2005, తేది.29.06.2005 ప్రకారం) (2. ఒరిజినల్ రిజిష్టర్డు పవర్ ఆఫ్ అటార్నీతో విక్రయించడానికి గల డాక్యుమెంట్ నెం.4734/2002, తేది.23.11.2002 ప్రకారం): సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, ఆదర్శ్ నగర్, 3వ రోడ్డు, డి.నెం.3-85-3, చినగదిల గ్రామం, ఎస్.నెం.107/1 & 107/2, పట్టా నెం.189, ప్లాట్ నెం.8 లోని 225 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణం గల అర్బన్ నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ వుమ్మనేని శివ నాగేశ్వరరావు గారి పేరున కలదు. ఆస్తి హద్దులు (డాక్యుమెంట్స్ ప్రకారం): తూర్పు : ప్లాట్ నెం.6, దక్షిణం : ఎన్. లలిత కుమారి గారికి చెందిన భూమి, పడమర : ప్లాట్ నెం.10, ఉత్తరం : 15 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.99,00,000/- ధరావత్తు : రూ.9,90,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.99,000/-

తనఖా ఆస్తి-3: (1. ఒరిజినల్ రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4851/2005, తేది.13.06.2005 ప్రకారం) (2. ఒరిజినల్ రిజిష్టర్డు జిపిఎ డాక్యుమెంట్ నెం.4713/2005, తేది.08.06.2005 ప్రకారం): సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, తలారివానిపాలెం గ్రామం, అగనంపూడి పంచాయితీ, ఎస్.నెం.19/2 నుండి 22, ప్లాట్ నెం.ఎమ్ఐజి-140 వద్ద 311 చ॥గ॥లు విస్తీర్ణం గల అర్బన్ నివాస ఓపెన్ ప్లాట్ యావత్తు ఆస్తి శ్రీ కందిమళ్ళ గంగాధరరావు గారికి చెందినది. ఆస్తి హద్దులు (డాక్యుమెంట్స్ ప్రకారం): తూర్పు : ప్లాట్ నెం.141, దక్షిణం : ప్లాట్ నెం.145, పడమర : ప్లాట్ నెం.139, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.66,50,000/- ధరావత్తు : రూ.6,65,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.66,500/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనలు కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్ పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 25.11.2025, స్థలం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు ఆర్‌బిఐ భారీ జరిమానా

ముంబయి : ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ మరోమారు కన్నెర్ర చేసింది. ఆర్‌బిఐ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆ బ్యాంకుకు రూ.91 లక్షల జరిమానా విధించింది. వడ్డీ రేట్లు, ఆర్థిక సేవల అవుట్‌సోర్సింగ్, కెవైసి నిబంధనలపై ఆర్‌బిఐ ఆదేశాలకు కట్టుబడి ఉండలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఒకే రుణ కేటగిరీకి బహుళ రేట్లను ఉపయోగించింది. కెవైసి నిబంధనలకు అనుగుణంగా ఉన్నారో లేదో నిర్ధారించే పనిని బాహ్య ఏజెంట్లకు అప్పగించడాన్ని ఆర్‌బిఐ తప్పుబట్టింది. అదే విధంగా హెచ్‌డిఎఫ్‌సి అనుబంధ సంస్థ ఒక్కటి బ్యాంకింగ్ కంపెనీ చేపట్టడానికి అనుమతించబడని వ్యాపారాన్ని నిర్వహించిన విషయాన్ని ఆర్‌బిఐ గుర్తించింది.

జనవరి 9న 'జననాయగన్' విడుదల

దళపతి విజయ్ నటిస్తున్న 'జననాయగన్' సినిమా వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది. ప్రచార కార్యక్రమాల షెడ్యూల్‌ను చిత్ర యూనిట్ ఫైనల్ చేసింది. త్వరలోనే సినిమా ట్రైలర్ విడుదల కానుంది. డిసెంబర్ 5, 6 తేదీల్లో సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నట్లుగా సమాచారం. డిసెంబర్ 27న మలేషియాలో ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నారు. అదే రోజున గ్రాండ్ మ్యూజిక్ కాన్సర్ట్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక సినిమా విడుదల విషయానికి వస్తే జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విజయ్ కెరీర్‌లో ఇదే చివరి సినిమా కావొచ్చన్న ప్రచారం నేపథ్యంలో 'జననాయగన్' పై అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఇప్పటికే సోషల్ మీడియాలో సినిమా పేరు విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

రవీంద్ర భారతిలో సావిత్రి 90వ జయంతి సభలు

మహానటి సావిత్రి 90వ జయంతి సభలను నిర్వహించబోతున్నట్లు ఆమె కూతురు విజయ చాముండేశ్వరి ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రముఖ కళా సంస్థ 'సంగమం' ఫౌండేషన్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకా దత్, స్వప్నాదత్, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్యని ప్రత్యేకంగా సత్కరించనున్నారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారు. చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు.

సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు'

శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంతో మారి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం నుంచి మొదటి గీతం 'భీమవరం బల్మా' భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన విషయం తెలిసిందే. జనవరి 14న థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది.

'లవ్ డేస్' గ్లింప్స్ విడుదల

నవీన్, కుసుమ చందక జంటగా ఆన్ క్యాన్ ఎంటర్టైన్మెంట్స్, క్రిసెంట్ సినిమాస్ బ్యానర్ల మీద మాదల వెంకటకృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'లవ్ డేస్'. ఏ టాక్సిక్ లవ్ స్టోరీ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని సురేష్ లంకలపల్లి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి టైటిల్, గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదలచేసింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు సముద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, "గీతాంజలి', 'తొలి ప్రేమ', 'అందాల రాక్షసి' లాంటి అద్భుతమైన ప్రేమ కథల్లా ఈ 'లవ్ డేస్' నిలిచిపోతుంది. 'లవ్ డేస్' పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఈ మూవీ జీవితంలో ఎన్నో మెమోరీస్‌ను అందించాలని కోరుకుంటున్నాను. ఈ మూవీ బిగ్ సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101,102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై - 400051

స్వాధీన నోటీసు

(స్థిరాస్తుల కోసం) (సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 8 (1) ప్రకారం)

కింద సంతకం చేసిన వ్యక్తి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, కామర్షోన్ ... [illegible]

స్థిర ఆస్తుల వివరణ

[illegible]

కార్తి 'అన్నగారు' టీజర్ విడుదల

పోలీసు అధికారిగా కార్తి నటిస్తున్న చిత్రం 'వా వాతియార్'. కృతిశెట్టి హీరోయిన్‌గా చేస్తున్నారు. నలన్ కుమారస్వామి తెరకెక్కిస్తున్నారు. తెలుగులో ఈ సినిమా 'అన్నగారు వస్తారు' టైటిల్‌తో విడుదల కానుంది. శుక్రవారం సోషల్ మీడియా వేదికగా ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేసి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మాణంలో స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై ఈ చిత్రం రాబోతోంది.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101,102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై - 400051

స్థిర ఆస్తుల అమ్మకానికి నోటీసు

స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు ఇ-వేలం అమ్మకానికి 15 రోజుల నోటీసు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8 మరియు 9 నిబంధనలతో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ కింద స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు, 2002 సాధారణంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తులన్నింటినీ క్రింద పేర్కొన్న తేదీ మరియు సమయంలో "ఎక్కడ ఉందో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే" కింద విక్రయించబడతాయి, ఇక్కడ క్రింద పేర్కొన్న తేదీ మరియు సమయంలో, ఇక్కడ పేర్కొన్న బకాయిలను మరియు వాటిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రికవరీ చేయడానికి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ నుండి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ కారణంగా, రుణగ్రహీతలు మరియు హామీదారులు క్రింద పేర్కొనబడ్డారు. రిజర్వ్ ధర, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) మరియు ఇఎండి డిపాజిట్ చివరి తేదీ కూడా పేర్కొనబడ్డాయి ఇక్కడ క్రింద:

రుణగ్రహీత(లు)/ గ్యారంటర్(లు) / లోన్ అకౌంట్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తము	స్థిరాస్తి వివరణ	రిజర్వ్ ధర, ఇఎండి & ఇఎండి సమర్పణ చివరి తేది	ఇ-వేలం తేది మరియు సమయం
1. శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్ 2. మంగం శ్రీనివాసరావు 3. మంగం హేమలత లోన్ అకౌంట్ నెం: 192401311222980	23/06/2023 13.06.2023 నాటికి రూ.1,72,75,591/- (రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల తొంబై ఒక్కటి మాత్రమే)	డాక్యుమెంట్ నెం.1274/2016, ఎస్ఆర్ఓ-గుణదలకు సంబంధించి 250 చదరపు గజాలు లేదా 209 చదరపు మీటర్ల స్థలం, దానితో పాటు షెడ్ రూ.490, అసిస్మెంట్ నెం.41033, ప్లాట్ నెం.10, డోర్ నెం.54-6-87, జవహర్ నగర్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, ఎస్ఆర్ఓ -గుండాల, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, సరిహద్దు: తూర్పు: 60 అడుగుల వెడల్పు గల రోడ్డు - అడుగులు 25-0బీ దక్షిణం: వి. శివశంకర్ ఆస్తి - అడుగులు 90-0బీ పడమర: ప్లాట్ నెం.63 - అడుగులు 25-0బీ ఉత్తరం: ప్లాట్ నెం.11 - అడుగులు 90-0.	రిజర్వ్ ధర: రూ.21,33,000/-(రూపాయలు ఇరవై ఒక లక్ష ముప్పై మూడు లక్షలు మాత్రమే) ఇఎండి: రూ.2,13,300/- (రూపాయలు రెండు లక్షల పదమూడు వేల మూడు వందలు మాత్రమే) ఇఎండి డిపాజిట్ చివరి తేదీ: 15/12/2025	తేదీ: 16/12/2025 సమయం: ఉ॥ 11:00 నుండి మ॥ 02:00 వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సంప్రదించండి 1) శ్రీ ఎస్.కిరణ్: +91-9247330922 2) శ్రీ ఎ.జెగదాష్: +91- 9597959562 3) శ్రీ జి దుర్గా ప్రసాద్: +91 8886851222 లేదా ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ www.smfgindiacredit.com లో అందించిన లింక్‌ను చూడండి.

తేది : 27.11.2025, స్థలం : విజయవాడ సం/- అధీకృత అధికారి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

यूनियन बैंक ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, UBI బిల్డింగ్, చంగల్‌రావుపేట, విశాఖపట్నం - 530001. ఫోన్ నెం.0891-2537792/82,
E-mail: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత: చిరునామా-1: మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ... [illegible]

రిజర్వు ధర : రూ.51,00,000/- ధరావత్తు : రూ.5,10,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.51,000/-

తనఖా ఆస్తి-2: [illegible]

రిజర్వు ధర : రూ.1,74,00,000/- ధరావత్తు : రూ.17,40,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.1,74,000/-

తనఖా ఆస్తి-3: [illegible]

రిజర్వు ధర : రూ.1,34,00,000/- ధరావత్తు : రూ.13,40,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.1,34,000/-

తనఖా ఆస్తి-4: [illegible]

రిజర్వు ధర : రూ.82,00,000/- ధరావత్తు : రూ.8,20,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.82,000/-

తనఖా ఆస్తి-5: [illegible]

రిజర్వు ధర : రూ.6,50,00,000/- ధరావత్తు : రూ.65,00,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.6,50,000/-

తనఖా ఆస్తి-6: [illegible]

రిజర్వు ధర : రూ.5,20,00,000/- ధరావత్తు : రూ.52,00,000/- బిడ్ పెంపుదల మొత్తం:రూ.5,20,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనలు కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్ పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 26.11.2025, స్థలం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెప్టెంబర్ త్రైమాసికంలో జిడిపి 8.2 శాతం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 8.2 శాతంగా నమోదయ్యిందని కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జిడిపి 5.6 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన క్యూ2లో మూలధన వ్యయం అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ.. గ్రామీణ స్థాయిలో వినియోగం పెరగడం, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల జిడిపికి మద్దతును అందించిందని ఎన్ఎస్ఒ పేర్కొంది. జిడిపిలో 14 శాతం వాటా కలిగిన తయారీ రంగం 9.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గతేడాది ఈ రంగం వృద్ధి 2.2 శాతంగా నమోదయ్యింది. జిడిపిలో 57 శాతం వాటా కలిగిన ప్రయివేటు సెక్టార్ వ్యయంలో గడిచిన క్యూ2లో 7.9 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 7.0 శాతంగా నమోదయ్యింది.

4,5 తేదీల్లో పుతిన్ భారత్ పర్యటన

న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబరు 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. పుతిన్ నేతృత్వంలోని రష్యా ప్రతినిధి బృందం 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటుందని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.

ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని సమీక్షించేందుకు ఇరు దేశాల నాయకత్వానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తోందని విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. అలాగే ఇప్పటికే ఇరు దేశాల మధ్య వున్న ప్రత్యేక, విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు దార్శనికతను నిర్ధారించడం, పరస్పర ఆసక్తి కలిగిన అంశాలతో పాటూ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై పరస్పరం అభిప్రాయాల మార్పిడికి కూడా ఈ పర్యటన దోహదపడుతుందని పేర్కొంది. 2021లో జరిగిన 21వ వార్షిక సదస్సుకు పుతిన్ హాజరయ్యారు. ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములతో చర్చలు జరుపుతారు. 28 పాయింట్లతో ఉక్రెయిన్-రష్యా శాంతి ప్రణాళికను ట్రంప్ వెలువరించిన నేపథ్యంలో పుతిన్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఎయిర్ ప్యూరిఫైయర్లపై జిఎస్‌టి తొలగించండి

- కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఎయిర్, వాటర్ ప్యూరిఫైయర్లపై విధించిన 18 శాతం జిఎస్‌టిని తక్షణమే తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఢిల్లీ, దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో గాలి నాణ్యత తీవ్రంగా క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ఆయన ఎక్స్‌లో హిందీలో పోస్టు చేశారు. స్వచ్ఛమైన నీరు, గాలి ప్రతీ పౌరుడి ప్రాథమిక హక్కులని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. 'ఢిల్లీ, ఉత్తర భారతదేశం అంతటా గాలి ప్రాణాంతకంగా మారింది. పరిష్కారాలను అందించే బదులుగా ప్రభుత్వం ప్రజల నుండి మరిన్ని పన్నులు వసూలు చేస్తోంది' అని కేజ్రీవాల్ విమర్శించారు. కాలుష్యం నుండి తమ కుటుంబాలను రక్షించుకోవడానికి ఎయిర్ ప్యూరిఫైయర్‌లను కొనడానికి వెళుతున్న ప్రజలపై కేంద్రం 18 శాతం జిఎస్‌టి వసూలు చేస్తుందని, పూర్తిగా అన్యాయమని విమర్శించారు.

బాధ్యత కలిగిన స్వరంగా భారత్ : రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : శాంతి, చర్చలు, సంప్రదింపుల ప్రక్రియ పట్ల భారత్‌కు విశ్వాసం వుంది, కానీ దేశ భద్రత, సార్వభౌమాధికారానికి వచ్చేసరికి రాజీపడే ప్రసక్తే లేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రస్తుతం మారుతున్న ఈ అంతర్జాతీయ వాతావరణంలో భారతదేశం 'సమతుల్యంతో కూడిన, బాధ్యత కలిగిన స్వరం' గా మారిందని శుక్రవారం ఇక్కడ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్, గ్లోబల్ సౌత్ దేశాల దృష్టిలో భారత్ విశ్వసనీయమైన, ఆధారపడదగిన భాగస్వామి అని పేర్కొన్నారు. భారతదేశం సాధించిన ఆర్థిక ప్రగతి, సాంకేతిక సామర్థ్యాలు, సూత్రబద్ధమైన విదేశాంగ విధానం ఇవన్నీ కలిసి భారత్‌కు ఈ స్థాయిని తెచ్చిపెట్టాయని అన్నారు. బాధ్యత, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, నాగరిక విలువల్లో పాదుకుపోయిన విశ్వాసంతో అంతర్జాతీయ చర్చలకు భారత్ ఒక రూపం తీసుకువస్తోందని సింగ్ పేర్కొన్నారు.

ఇమ్రాన్ భద్రతపై తనయుడి ఆందోళన

- అంతర్జాతీయ సమాజ జోక్యానికి వినతి

లండన్ : పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ భద్రత విషయంపై ఆయన తనయుడు కాసిం ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని తన తండ్రి ప్రాణాలు కాపాడాలని కోరారు. అవినీతి, ఇతర ఆరోపణలపై జైలులో ఉన్న తన తండ్రిని చూడటానికి అధికారులు అనుమతించడం లేదని వాపోయారు. ఇమ్రాన్ ఖాన్ చిన్న కుమారుడైన కాసిం ఖాన్ లండన్‌లో నివసిస్తున్నారు. అక్కడి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో 'నా తండ్రి ఇమ్రాన్‌ఖాన్‌పై సంపూర్ణ దిగ్బంధన ఆంక్షలు విధించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి తెలియకూడదని ఇలా చేశారు. నాన్న ఎలా ఉన్నారో తెలియక కుటుంబమంతా ఆందోళనలో ఉన్నాం. అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని మా తండ్రి ప్రాణాలు కాపాడాలి' అని కాసిం విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐఆర్ అంతా పెద్ద కుట్ర

- ప్రజలు అప్రమత్తంగా వుండాలి
- సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ విమర్శ

లక్నో : ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మొత్తంగా ఒక పెద్ద కుట్ర అని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేశ ప్రజలకు వ్యతిరేకంగా ఈ కుట్రకు తెరలేపారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో శుక్రవారం ఆయన ఒక వీడియో సందేశాన్ని పోస్టు చేశారు. ఆంగ్లేయుల వలసవాద కాలం నాటి కన్నా అధ్వాన్నమైన పరిస్థితుల్లోకి పౌరులను నెట్టేస్తుందని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎక్స్‌లో 20సెకండ్ల వీడియో పెట్టారు. బిజెపి అమలు చేస్తున్న ఈ మెగా కుట్రకు వ్యతిరేకంగా మనమంతా సమైక్యంగా వుండి ఎండగట్టాలని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు. "ఇదంతా ప్రజాస్వామ్యాన్ని మోసం చేయడమే, ప్రజలు అప్రమత్తంగా వుండాలి, ఈరోజు ఓట్లలో కోత వుంటుంది, రేపు పేర్లను భూ రికార్డులు, రేషన్ కార్డులు, కుల ధృవీకరణ సర్టిఫికెట్లు, రిజర్వేషన్లు, చివరకు బ్యాంక్ ఖాతాలు, లాకర్ల నుండి తొలగిస్తారని అఖిలేష్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ప్రజలు తక్షణమే మేల్కొని, ప్రతి ఒక్క ఓటును కాపాడుకోవాలన్నారు. బిజెపి నేతలు, మిత్రపక్షాలు కలిసి బహిరంగంగా చేస్తున్న ఈ దోపిడీ నుండి దేశాన్ని కాపాడాలన్నారు. మన ఓటు ద్వారా మన గుర్తింపును కాపాడుకోవాలన్నారు. లేనిపక్షంలో మనల్ని బయటివారుగా వారు ప్రకటిస్తారని విమర్శించారు.

బెంగాల్‌లో 40 ఎస్ఐఆర్ మరణాలు

- ఇసికి టిఎంసి ఫిర్యాదు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటి వరకూ 40 ఎస్ఐఆర్ సంబంధిత మరణాలు సంభవించాయని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) విమర్శించింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) పూర్తిస్థాయి బెంచ్‌తో టిఎంసి ప్రతినిధి బృందం శుక్రవారం సమావేశమయింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ (సిఇసి) చేతులు రక్తంతో తడిసాయని ఆరోపించింది. ఈ సమావేశం వివరాలను బృందానికి నేతృత్వం వహించిన డెరెక్ ఓ'బ్రియన్ విలేకరులకు వివరించారు. సిఇసి ముందు తమ పార్టీ ఐదు ప్రశ్నలను ఉంచిందని, కానీ ఆయన ఎలాంటి సమాధానాలు ఇవ్వలేదని తెలిపారు. ఎస్ఐఆర్‌ను టిఎంసి వ్యతిరేకించడం లేదని, కానీ ఎన్నికల కమిషన్, ఇసిల ప్రణాళిక లేని విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా ప్రణాళిక లేదని, హృదయ విదారకమైనదని వ్యాఖ్యానించారు. ఈ ప్రతినిధి బృందంలో లోక్‌సభ ఎంపిలు మహువా మొయిత్రా, సతాబ్ది రాయ్, కల్యాణ్ బెనర్జీ, ప్రతిమా మోండల్, సజ్దా అహ్మద్, రాజ్యసభ ఎంపిలు డోలా సేన్, మమతా ఠాకూర్, సాకేత్ గోఖలే, ప్రకాష్ చిక్ బారిక్ ఉన్నారు. ప్రస్తుతం బెంగాల్‌తో సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓట్ల జాబితాల ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

గోవాలో శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోడీ

గోవా : ప్రపంచంలోనే ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం గోవాలోని పార్తగల్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ విగ్రహం ఎత్తు 77 అడుగులు. శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ మఠం 550వ వార్షికోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గవర్నరు అశోకగజపతిరాజు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన కర్ణాటకలోని ఉడిపిలో శ్రీకృష్ణ మఠం, పర్యాయ పుట్టిగే మఠం నిర్వహించిన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఇక్కడ నిర్వహించిన లక్ష గొంతుకలతో గీతాపారాయణం కార్యక్రమంలో పాల్గొని శ్లోకాలను పఠించారు. ఇక్కడ కృష్ణుడి గుడి ముందు ఉన్న సువర్ణ తీర్థ మండపాన్ని కూడా మోడీ ప్రారంభించారు.

2 కోట్లకు పైగా 'ఆధార్'లు డియాక్టివేట్

న్యూఢిల్లీ : రెండు కోట్లకు పైగా ఆధార్ నంబర్లను యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) డియాక్టివేట్ చేసింది. ఇవన్నీ మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఉడాయ్ ఈ చర్య తీసుకుంది. ఆధార్ డేటాబేస్ ఖచ్చితత్వాన్ని నిరంతరం కొనసాగించడానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మరణించిన వ్యక్తులకు చెందిన రెండు కోట్లకు పైగా ఆధార్ నంబర్లను డియాక్టివేట్ చేసినట్లు ఉడాయ్ ఒక ప్రకటనలో తెలిపింది. మరణించిన వ్యక్తుల సమాచారాన్ని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ), రాష్ట్రాల ప్రజా పంపిణీ వ్యవస్థ, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం.. మొదలైన వాటి నుంచి సేకరించినట్లు తెలిపింది.

పట్టణీకరణ పేరుతో అన్యాయం

- భూములను కోల్పోతున్న అట్టడుగు వర్గాలు
- ఈ విషయంలో ఓ సమగ్ర చట్టం అవసరం : ఏఐఎఫ్‌డబ్ల్యూఐ డిమాండ్

న్యూఢిల్లీ : దేశంలో పట్టణీకరణ, అభివృద్ధి పేరిట అట్టడుగు వర్గాలు భూములను కోల్పోతున్నాయని ఓ పౌర సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని నిరోధించేందుకు ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేసింది. అణగారిన వర్గాల భూమి హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని 'ఆలిండియా ఫోరం ఫర్ ఉమెన్ ఇంటలెక్ట్ (ఏఐఎఫ్‌డబ్ల్యూఐ)' ఆందోళన చెందింది. ప్రభుత్వ ప్రాజెక్టులు, నగరీకరణ, పారిశ్రామికీకరణ పేరుతో సామూహిక భూములు, వ్యక్తిగత భూములు కూడా కోల్పోతున్నాయని వివరించింది. కేంద్ర ప్రభుత్వం భూమిని జీవనాధారంగా గుర్తిస్తూ, స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి తీసుకొని.. అట్టడుగు వర్గాలకు సమానంగా పంపిణీ చేసేలా ఒక సమగ్ర చట్టం తీసుకురావాలని సూచించింది. పారిశ్రామికీకరణ, పట్టణీకరణ దూసుకెళ్తున్న కారణంగా అట్టడుగు వర్గాలు తమ కమ్యూనిటీ భవనాలు, వ్యక్తిగత భూములు కోల్పోతున్నాయని ఏఐఎఫ్‌డబ్ల్యూఐ కన్వీనర్ పి.శివకామి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ల్యాండ్ కాన్‌ఫ్లిక్ట్ వాచ్ నివేదిక 2020ని ఉటంకించింది. 26.8 లక్షల హెక్టార్ల సామూహిక, అటవీ భూమి రాష్ట్ర ప్రభుత్వ ల్యాండ్ బ్యాంకులకు బదిలీ అయిందని వివరించింది. ఈ ప్రక్రియలో సామాజిక హక్కులు పక్కదోవపడ్డాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో 50-60 శాతం మంది భూమిలేనివారేనంటూ ఆమె వివరించింది. భారత్ వంటి దేశంలో భూమి అంటే కేవలం ఆస్తి మాత్రమే కాదనీ.. అది ఒక జీవనాధారం, గౌరవం, గుర్తింపు అని శివకామి వివరించారు. అయితే ఇలాంటి ప్రక్రియలో ఎస్సీలు, ఎస్టీలు, అటవీ నివాసితులు ఎక్కువగా భూములు కోల్పోతున్నారని తెలిపారు.

దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సాగు భూమిలో గణనీయమైన భాగం మతపరమైన సంస్థలు, ముఖ్యంగా ఆలయ భూముల కింద ఉన్నదని శివకామి చెప్పారు. అయితే అవి ఇప్పుడు ఆక్రమణ, లీజు కింద ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వీటిపై పని చేసే దళిత, అట్టడుగు వర్గాల కౌలు రైతులకు చట్టబద్ధమైన భూమి హక్కులు లేవని చెప్పారు. ప్రభుత్వం ఒక సమగ్ర చట్టం తీసుకొస్తేనే అట్టడుగు వర్గాలకు భూమి హక్కులు, గౌరవం లభిస్తుందనీ, అదే వారి జీవన భద్రతకు ప్రధాన మార్గమని ఆమె అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కార్మికుల ఉద్యమబాట

- 30 దేశాల్లో నిరసనల హోరు
- గిగ్ వర్కర్లు, గిడ్డంగుల సిబ్బంది ఆందోళనలు
- జర్మనీలో 3 వేల మంది సమ్మె
- కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం డిమాండ్

జర్మనీలో ఆందోళన చేస్తున్న అమెజాన్ కార్మికులు

వాషింగ్టన్ : అమెజాన్ కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. శుక్రవారం నాడు 'మేక్ అమెజాన్ పే' పేరుతో 30కి పైగా దేశాల్లో కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెలు, నిరసనలతో కదంతొక్కారు. అమెజాన్ విధానాలకు వ్యతిరేకంగా యుఎన్ఐ గ్లోబల్ కార్మిక సంఘం, మానవ హక్కుల సంస్థలు, పర్యావరణ వేత్తలు బ్లాక్ ఫ్రైడే (శుక్రవారం) నుంచి సైబర్ మండే (సోమవారం) వరకూ నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ నిరసనల్లో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ పిలుపులో భాగంగా భారత్‌లో వివిధ రాష్ట్రాల్లోని 20 నగరాల్లో అమెజాన్ గిడ్డంగి కార్మికులు, గిగ్ వర్కర్లు రోడ్డెక్కారని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించామని అమెజాన్ ఇండియన్ వర్కర్స్ యూనియన్ తెలిపింది. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే జర్మనీలోని అమెజాన్ సంస్థలో 3 వేల మంది కార్మికులు సమ్మె నిర్వహించారు. స్పెయిన్‌లో ఆ సంస్థ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అమెరికా అంతటా నిరసనలు జరిగాయి. డెన్మార్క్, గ్రీస్, యునైటెడ్ కింగ్‌డమ్, పోలాండ్, లక్సెంబర్గ్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా వంటి అనేక దేశాల్లో నిరసన ప్రదర్శనలతో పాటు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రొగ్రెసివ్ ఇంటర్నేషనల్ పొలిటికల్ ఆర్గనైజేషన్ కో-ఆర్డినేటర్ డేవిడ్ అడ్లర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను అమెజాన్ కాలరాస్తుందని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రమాణస్వీకారానికి నిధులు సమకూర్చుతుందని కానీ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఐసిఇ దాడుల నుండి పాలస్తీనియన్లను అణచివేత వరకూ అమోజాన్ సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కంపెనీ ఉత్పాదక పెరిగిపోతుందని, దానితో కఠినమైన పరిస్థితులు తలెత్తాయని ఆయన వివరించారు. దీంతో కార్మికులు బలవంతంగా సంక్షోభంలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవం, భద్రత లేదని, అనారోగ్యంతో వరుసగా మూడు రోజులు సెలవు పెడితే ఉద్యోగం నుండి తొలగిస్తున్నారని తెలిపారు. అయితే అమెజాన్ దీనిపై స్పందిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. కార్మికులకు గొప్ప జీతాలు ఇస్తున్నామని, అవకాశాలు కల్పిస్తున్నామని, నిరసనల ప్రభావం కంపెనీపై లేదని తెలిపింది. అయితే యుఎన్ గ్లోబల్ వర్కర్స్ యూనియన్ సోమవారం వరకూ ఆందోళనలు కొనసాగుతాయని ప్రకటించింది.

యువ కళాకారుని హత్య

(మొదటిపేజీ తరువాయి)

నిఘా వేసిన ఆ ముఠా పకడ్బందీగా పథకం రూపొందించి ఆయనను హతమార్చిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కత్తులతో వెంబడించి....

విజయవాడలో ఈ నెల 30వ తేదిన జరిగే ఒక కార్యక్రమంలో పెంచలయ్య బృందం 'యోగి వేమన' కళా రూపాన్ని ప్రదర్శించాల్సి ఉంది. శుక్రవారం ఉదయం నుండి దానికి సంబంధించిన పనుల్లోనే ఆయన బిజీగా ఉన్నారు. బడి ముగిసిన తరువాత ట్యూషన్‌కు వెళ్లిన తన పిల్లలను తీసుకురావడానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నారాయణ కళాశాల సమీపానికి ఆయన వెళ్లారు. పిల్లలను తీసుకుని టూవీలర్‌పై వస్తున్న సమయంలో ముఖానికి ముసుగులతో ఉన్న ముగ్గురు నలుగురు వ్యక్తులు ఆయన వాహనానికి అడ్డుగా వెళ్లి, దాడి చేశారని చెబుతున్నారు. దీంతో బండి మీద నుండి పడిపోయిన ఆయన, పిల్లలను తీసుకుని రోడ్డుమీద కొంత దూరం పరిగెత్తే ప్రయత్నం చేశారు. అయితే, నాలుగు వైపుల నుండి చుట్టుముట్టిన ముసుగు వ్యక్తులు ఆయన ముఖంతో పాటు శరీరమంతా విచక్షణా రహితంగా పొడిచి, అక్కడి నుండి పారి పోయారు. ఆ సమయంలో అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానికులను కూడా వారు బెదిరించారు. కత్తుల దాడితో నెత్తుటి మడుగులో కుప్పకూలిన పెంచలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో ఆయన వెంట ఉన్న పిల్లలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కుటుంబానికి, సిపిఎం నేతలకు స్థానికులు సమాచారం అందించారు. రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పెంచలయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసేందుకు దుండగులు వినియోగించిన మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. జిజిహెచ్‌లో పెంచలయ్య మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, అల్లాడి గోపాల్, ఐద్వా రూరల్ కార్యదర్శి షాహినా బేగం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పి.నరసింహ, ఎంవి.రమణ సందర్శించారు.

కఠినంగా శిక్షించండి : సిపిఎం డిమాండ్

పెంచలయ్య హత్యను సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. గూండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించారు. హత్య చేసిన గూండాలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో గంజాయి బారిన పడకుండా యువతను చైతన్య పరుస్తున్నందున ఓర్చుకోలేని గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠా ఈ అఘాయిత్యానికి పాల్పడిందని పేర్కొన్నారు. ఇలాంటి ముఠాలను కఠినంగా అణచివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజానాట్యమండలి దిగ్భ్రాంతి

పెంచలయ్య హత్య పట్ల ప్రజానాట్యమండలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. మంగరాజు, ఎస్. అనిల్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. పెంచలయ్య అనేక కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరిచేవాడని, సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన సింహపురి సాంస్కృతిక ఉత్సవాల్లో వేమన కళారూపాన్ని ఇతర కళాకారులతో కలిసి ఆయన ప్రదర్శించారని తెలిపారు. 30వ తేదీన గాదె సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని ఎంబివికెలో నిర్వహించే కార్యక్రమంలో కూడా ఆ కళారూపాన్ని ప్రదర్శించాల్సి ఉందని, కొద్ది రోజులుగా ఆ పనిలోనే ఉన్నారని తెలిపారు. శుక్రవారం నాడు కూడా ఈ విషయమై ఫోన్‌లో పలుమార్లు మాట్లాడారని, సాయంత్రానికి హత్య వార్త వినాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దారుణానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ చేశారు.

ఖండించిన డివైఎఫ్ఐ, కెవిపిఎస్

పెంచలయ్య హత్యను డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న ఖండించారు. డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పనిచేస్తుండటంతో ఈ హత్యకు పాల్పడ్డారని వెల్లడించారు. 'డ్రగ్స్ అంతం - డివైఎఫ్ఐ పంతం' నినాదంతో పెద్దయెత్తున పోరాటం కొనసాగుతుందన్నారు. దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కూడా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

ఫ్రెడరిక్ ఏంగెల్స్‌కు సిపిఎం నివాళి



న్యూఢిల్లీ : మార్క్సిస్టు ప్రపంచ దృక్పథం పరిణామ క్రమంలో, దాని సిద్ధాంత పునాదులను విస్తరించడంలో కార్ల్ మార్క్స్‌తో పాటూ కీలకమైన పాత్రను పోషించారంటూ ఫ్రెడరిక్ ఏంగెల్స్‌ను స్మరించుకుంటూ సిపిఎం ఘన నివాళు లర్పించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. కార్మిక శక్తిని విజయ పథం వైపునకు నడిపించే సామర్థ్యం గల విప్లవాత్మక సంస్థను నిర్మించేందుకు తన యావత్ జీవితాన్ని ఆయన అంకితం చేశారని కొనియాడింది. లెనిన్ వ్యాఖ్యానించినట్లుగా, తమ శక్తి ఏమిటో, దాని గురించి ఎంత చైతన్యవంతంగా వుండాలో కార్మిక వర్గానికి ఏంగెల్స్ నేర్పారు. కలలకు బదులుగా శాస్త్రీయ దృక్పథాన్ని జోడించారు. రెడ్ శాల్యూట్ కామ్రేడ్ అంటూ ఏంగెల్స్‌కు సిపిఎం జోహార్లు అర్పించింది.

బూట్లు, దుస్తుల్లో డ్రగ్స్

- కొరియర్‌లో ఢిల్లీ టూ తెలంగాణ
- డ్రగ్స్ సరఫరాలో మాస్టర్ మైండ్ అరెస్ట్
- రూ.12 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధానిలో ఢిల్లీ పోలీసులతో కలిసి తెలంగాణ ఈగల్ టీమ్ చేపట్టిన భారీ ఆపరేషన్‌లో కీలక ఆధారాలు సేకరించింది. పెద్దయెత్తున నడుస్తోన్న డ్రగ్స్ దందాను గుర్తించిన పోలీసులు, ఢిల్లీ, గ్రేటర్ నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలో ఏకకాలంలో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో డ్రగ్స్ సరఫరాలో మాస్టర్ మైండ్‌తో పాటు, రూ.12 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. దాదాపు నెల రోజులకు పైగా నిఘా పెట్టిన ఈగల్ టీమ్ ఈ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా ఆటకట్టించింది. ఈ వివరాలను శుక్రవారం ఢిల్లీ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికారులు వెల్లడించారు. తెలంగాణ ఈగల్ టీమ్ ఎస్‌పి సీతారాంతో కలిసి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ సురేంద్ర కుమార్ వివరించారు. నైజీరియన్ డ్రగ్ ముఠాపై ఢిల్లీ, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు. మెహురోలి, సంత్ ఘర్, నిలోథి, ప్రతాప్ ఎన్ క్లేవ్, గ్రేటర్ నోయిడా, మునిర్కా ప్రాంతాల్లో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో తెలంగాణ నుంచి 180 మంది పోలీసులు పాల్గొన్నట్లు చెప్పారు. మొత్తం 18 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించామని, ఇందులో గ్రేటర్ నోయిడాలో డ్రగ్స్ ఆర్థిక వ్యవహారాలు చూసే బద్రుదీన్ అనే కీలక వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మొత్తం రూ.12 కోట్ల విలువైన డ్రగ్స్ రికవరీ చేశామన్నారు. డ్రగ్స్ కేసులో 10 మందిని అరెస్టు చేయగా, తెలంగాణ పోలీసులు ఏడుగురిని, ఢిల్లీ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వీరిలో ఢిల్లీ ఎన్‌సిఆర్‌కు చెందిన వారని, ఇద్దరు నైజీరియా, యుగాండ నుంచి ఒకరు ఉన్నట్లు తెలిపారు. అలాగే వీసా గడువు ముగిసిన మరో 30 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణలో నమోదైన కేసుల ఆధారంగా వారిని అరెస్టు చేశామన్నారు. డ్రగ్స్ కంట్రోల్‌లో తెలంగాణ ఈగల్ టీమ్ కృషిని సిపి అభినందించారు.

కొరియర్‌లో డ్రగ్స్

దేశ రాజధాని ఢిల్లీ నుంచి దేశ వ్యాప్తంగా జరుగుతోన్న ఈ డ్రగ్స్ దందాలో వీస్తుపోయే నిజాలను తెలంగాణ ఈగల్ టీమ్ గుర్తించింది. ప్రధానంగా మెట్రోపాలిటన్ సిటీలకు చేరుతోన్న ఈ డ్రగ్స్ తీరును సేకరించింది. కొరియర్ ద్వారా ఢిల్లీ టూ తెలంగాణకు డ్రగ్స్ చేరుతుందని ఈగల్ టీమ్‌కు చెందిన ఎస్‌పి సీతారాం తెలిపారు. ముఖ్యంగా బూట్లు, షర్ట్ కాలర్‌లో ఉంచి డ్రగ్స్ కొరియర్ చేసేవారని వెల్లడించారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఢిల్లీ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టామన్నారు. ఢిల్లీ పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఈ ఆపరేషన్‌లో ఢిల్లీ పోలీసులు పూర్తి సహకారాన్ని అందించారన్నారు. ఫోన్ కాంటాక్ట్ డిటైల్స్ ద్వారా పూర్తి వివరాలు రాబట్టినట్లు చెప్పారు. అంతర్జాతీయ డ్రగ్ నిందితులతోపాటు, రూ.1,18,500 నగదు రికవరీ చేశామన్నారు. నైజీరియన్స్ బూట్లు, దుస్తుల్లో డ్రగ్స్ పంపిస్తున్నారన్నారు. వీరు తెలంగాణలోని 1,975 వినియోగదారులకు సప్లై చేస్తున్నారని తెలిపారు. గడిచిన రెండు నెలల్లో రూ.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. కాగా.. ఈ జాయింట్ ఆపరేషన్‌లో స్మగ్లింగ్ కొకైన్, ఎండిఎంఎ, హెరాయిన్, సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

శ్రీలంక కకావికలం

(మొదటిపేజీ తరువాయి)

కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బాపట్ల పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. 30వ తేదీన ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

తుపాను కారణంగా గత కొద్ది రోజులుగా శ్రీలంకలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతాలు నమోదయ్యాయి. శ్రీలంకలోని 25 జిల్లాల్లో 20 జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. 60 వేలకు పైగా కుటుంబాలు, రెండు లక్షల మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. శ్రీలంక వ్యాప్తంగా రెడ్ అలర్ట్‌ను అధికారులు ప్రకటించారు. ప్రధానంగా తూర్పు తీరం అంపారా, బట్టికలోవా, ట్రింకోమలిల్లో తీవ్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే సెంట్రల్ ప్రావిన్స్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కాండీ, నువారా ఎలియా, మాట్లేలు కూడా బాగా దెబ్బతిన్నాయి. అనేక ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. రహదారులన్నీ మునిగిపోవడంతో కొండ ప్రాంతాలకు వెళ్ళే పరిస్థితి లేదు. ఈ కొండ ప్రాంతాలపైనే మలయా తమిళ తేయాకు, రబ్బర్ కార్మికులు ఎక్కువగా నివసిస్తుం టారు. ఈ ప్రాంతాల్లో కొండచరియలు ఎక్కువగా కూలాయి. రోడ్లపైన కారులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుండడం, రాత్రుళ్ళు కుటుంబాలు రహదారులపై చిక్కుకుపోవడం, ప్రాణాలు కాపాడుకోవడానికి రాత్రంతా ఇళ్ళ పైకప్పులెక్కి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పలు దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని రీతిలో అత్యంత విధ్వంసాన్ని,నష్టాన్ని కలిగించి ఈ తుపానుకు తగు రీతిలో స్పందించడానికి అధికారులు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. పాఠశాలలకు శలవు ప్రకటించారు. అత్యవసర సేవలు మినహా ప్రభుత్వ కార్యాలయాలకు కూడా శుక్రవారం హాలిడే ప్రకటించారు. దేశాధ్యక్షులు అనూర దిశనాయకె అత్యవసర సమావేశం జరిపి అవసరమైన మార్గనిర్దేశనం చేశారు. అధ్యక్ష నిధి నుండి పది లక్షల లంక రూపాయిలను బాధితుల కుటుంబాలకు నష్టపరిహారంగా చెల్లించాల్సిందిగా ఆదేశించారు.

'ఆపరేషన్ సాగర్ బంధు'తో భారత్ సాయం

తుపాను తాకిడికి విలవిలలాడుతున్న శ్రీలంకకు సాయమందించడానికి భారత్ రంగంలోకి దిగింది. అత్యవసరంగా 'ఆపరేషన్ సాగర్ బంధు' కింద నిత్యావసరాలు, మందులు, ఇతర సామాగ్రిని పంపినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. అవసరమైతే మరింత సాయమందించడానికి సిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. శ్రీలంక ప్రభుత్వ అభ్యర్థన మేరకు తరలింపు చర్యలకు గానూ ప్రస్తుతం కొలంబోలో వున్న ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి హెలికాప్టర్లను కూడా భారత్ మోహరించింది.

తమిళనాడు తీర ప్రాంత జిల్లాలకు రెడ్ అలర్ట్

దిత్వా తుపాను నేపథ్యంలో శనివారం ఉత్తర తమిళనాడు కోస్తా తీర ప్రాంత జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీని ప్రభావం వల్ల తమిళనాడు వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం వుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. అదనపు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపాల్సిందిగా స్టాలిన్ కేంద్రాన్ని కోరారు. సైన్యం సహకారాన్ని కూడా అభ్యర్థించారు.

జీవన సౌరభం

పొగిడే వాళ్లు నీ చుట్టూ ఉంటే గెలిచినట్లు కాదు. తిట్టే వాళ్లు నీ పక్కన ఉంటే ఓడినట్లూ కాదు.

మీకోసం

చింతపండు రంగు మారకుండా ఉండాలంటే, డబ్బాలో కాస్త గళ్ల ఉప్పును వేసుకోవాలి.

బుల్లి సీతాకోకచిలుక

సీతాకోకచిలుకలు మకరందం కోసం పూల తోటకు బయలుదేరాయి. వాటిని ఒక పిచ్చుక చూసింది. చటుక్కున ఒక బుజ్జి సీతాకోకచిలుకను నోట కరుచుకుని గాల్లోకి ఎగిరింది. పాపం... ఆ బుజ్జిది విడిపించుకోవాలని శతవిధాలా ప్రయత్నించింది. దాని వల్ల కాలేదు. 'నాకు మా అమ్మంటే ఇష్టం. మా అమ్మకు నేనంటే ఇష్టం. మా అమ్మకు నేనొక్కదాన్నే! నన్ను వదిలిపెడితే మా అమ్మ దగ్గరకు పోతా' అని బుజ్జి పిచ్చుకని ఎంతో బతిమాలింది. అప్పుడు పిచ్చుక 'నిన్ను వదిలేస్తే నా బిడ్డల ఆకలి తీరేదెలా! నాకు నా బిడ్డల కడుపు నింపటం ముఖ్యం' అన్నది. అలా బుజ్జి సీతాకోకచిలుకను నోట కరచుకుని గూటికి చేరింది.

సీతాకోకచిలుకను పిల్లల ముందుంచి 'తినమన్న'ది. వాటికి దాని రంగు నచ్చింది. 'నువ్వు బాగున్నావు. నీ రంగు బాగుంది. భలే ముద్దొస్తున్నావు' అన్నాయి పిచ్చుక పిల్లలు. కానీ, బుజ్జి మాట్లాడలేదు. పిల్ల పిచ్చుకలు దానితో 'నిన్నే.. మాట్లాడవే' అన్నాయి. అప్పుడు అది తలెత్తింది. బుజ్జి ఏడవటం పిల్ల పిచ్చుకలు గ్రహించాయి. 'ఎందుకు ఏడుస్తున్నావు?' అని ప్రశ్నించాయి. 'మీ అమ్మ నన్ను మా అమ్మ నుంచి వేరుచేసి మీకు ఆహారంగా తెచ్చింది. మా అమ్మ లేకుండా నేనుండలేను. నాకు మా అమ్మ కావాలి. అక్కడికే పంపించమం'టూ బుజ్జి ఏడవసాగింది.

బుజ్జి ఏడుపు పిల్ల పిచ్చుకలను కదిలించింది. అవి తల్లితో 'ఈ బుజ్జిని వదిలేద్దాం.. చూస్తుంటే జాలేస్తుంది. మమ్మల్ని ఎవరైనా పట్టుకుపోతే నువ్వెంత బాధ పడతావో ఆలోచించు. ఈ బుజ్జిని వాళ్ల అమ్మ దగ్గర వదిలిపెట్టు' అని తల్లిని ప్రాధేయపడ్డాయి. పిల్ల పిచ్చుకల మాటలు తల్లిలో మార్పు తెచ్చాయి. అది బుజ్జిని తీసుకుని పూలతోటలో మకరందం తాగుతున్న తల్లి సీతాకోకచిలుక వద్ద వదిలిపెట్టింది. తల్లి పిచ్చుకకు బుజ్జి కృతజ్ఞతలు చెప్పింది.

– తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర,
బీటెక్ సెకండియర్ (ఈసీఇ),
ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల,
ఖమ్మం.



లెక్క తేల్చండి

చిన్నారులూ, ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 58

నేను గీసిన బొమ్మ

మోదుగు హారిక,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
మునుకుళ్ళ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

డెంగీ లాంటి జ్వరమే 'స్క్రబ్ టైఫస్'

ప్రాణాంతక స్క్రబ్ టైఫస్ వ్యాధి విజృంభిస్తోంది. ఇది పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గత కొన్ని రోజులుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఆసుపత్రుల్లో ఈ కేసులు విపరీతంగా నమోదవుతున్నాయి. స్క్రబ్ టైఫస్ అనేది ఓరియంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియాతో కలిగే వ్యాధి. చిగ్గర్ లేదా లార్వల్ మైట్ అనే చిన్న పురుగులు కుడితే వచ్చే జ్వరమిది. దీని భారినపడిన వారిలో తీవ్రజ్వరం, చలి, విపరీతమైన తలనొప్పి, దగ్గు జలుబు, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పి, శరీరంపై దురద, ఎర్రని మచ్చలు, కళ్ల మంట, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో రోగ నిర్ధారణ, యాంటీబయాటిక్ చికిత్స ప్రాణాంతక సమస్యలను నివారించడానికి చాలా ముఖ్యం.

మనదేశంలో ఇటీవలకాలంలో విస్తరిస్తున్న జ్వరాల్లో 'స్క్రబ్ టైఫస్' ఒకటి. అయితే ఇది కొత్త వ్యాధేం కాదు. పాతదే. డెంగీ జ్వరాన్ని పోలివుంటుంది. అయితే డెంగీ వైరస్ దోమల ద్వారా వ్యాప్తిస్తే ఈ జబ్బును కలుగజేసే రికెట్సియా (అంతర కణ బ్యాక్టీరియా) నల్లి లార్వాతో మనుషుల్లో చేరుతుంది. డెంగీ జ్వరానికి చికిత్స అవసరం లేని సందర్భాలు ఎక్కువ. అదే 'స్క్రబ్ టైఫస్' జ్వరాల్లో మాత్రం పదిమందిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మందిని ఇబ్బంది పెట్టొచ్చు. అందువల్ల ముందుగా గుర్తించి చికిత్సలు తీసుకోవటం చాలా ముఖ్యం. డాక్టరు సూచనలు పాటించి వైద్య సేవలు పొందించే ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, విపరీతమైన చలిగాలులు ఉండటం వల్ల రాష్ట్రంలో ఈ వ్యాధి బాగా విస్తరిస్తున్నట్లుగా సమాచారం. ప్రజలు అధైర్యపడకుండా ధైర్యంగా ఉంటే వ్యాధి నుంచి సులభంగా బయటపడొచ్చు. పీడితులకు సకాలంలో చికిత్స అందిస్తే మరణాల రేటు ఐదు శాతం లోపు ఉంటుంది. సకాలంలో చికిత్స అందకపోతే రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదముంది. పరిస్థితి తీవ్రతను బట్టి మరణాల రేటు 30 శాతం వరకు నమోదు కావొచ్చు. అనుమానిత కేసులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా రావడంతో నమూనాల సేకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేస్తే ఫలితం ఉంటుంది. స్క్రబ్ టైఫస్ కీటకాల తాకిడి ఆగస్టు నుంచి ఫిబ్రవరి మధ్య ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి. మనుషుల నుంచి మనుషులకు ఈ ఇన్‌ఫెక్షన్ సోకకపోయినా, కీటకం కాటుకు గురైన వ్యక్తి అస్వస్థతకు గురవుతారు. అందుకే తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

అవగాహన ముఖ్యం : స్క్రబ్ టైఫస్ అనేది ఓరియెంటియా సుత్సుగాముషి అనే గ్రామ్–నెగటివ్ బాక్టీరియాతో వస్తుంది. ఇది కణాల లోపల జీవించే బాక్టీరియా. ఈ బాక్టీరియా సోకిన లార్వా ట్రోంబికులిడ్ నల్లి లార్వా (చిగ్గర్స్) ద్వారా వ్యాపిస్తుంది. ఈ నల్లులు సాధారణంగా పొదలు, పంటపొలాల్లోని మొక్కల మధ్య ఎక్కువగా కనిపిస్తాయి. స్క్రీక్రీకులిడ్ వ్యాప్తి చేసే చిన్న సాలీడు జాతికి చెందిన నల్లులు కుడితే వాటి లార్వా మనుషుల్లో వ్యాప్తి చెందుతుంది. కరోనా వంటి విపత్కర పరిస్థితులను సైతం ఎదుర్కొన్నాం. ఇది చాలా చిన్నదే. స్క్రబ్ టైఫస్ అనేది ఒక రకమైన జ్వరం. ది నల్లి (మైట్) కరిచినప్పుడు వస్తుంది. లక్షణాలు ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటాయి. ఈ వ్యాధి సాధారణంగా అటవీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో పొలాలున్న చోట్ల నివశించే వారిలో కొంతమేరకు కనపడుతుంది. శరీరంపై నల్లి కుట్టినప్పుడు ఆ భాగంపై ఏర్పడే నల్లని మచ్చతో పుండును 'ఎస్కార్' అంటారు. ఇది పెరిగి నొప్పులు ఏర్పడి జ్వరం, తలనొప్పి, కండరాలపై దద్దుర్లు, వాపు వంటివి కనిపిస్తాయి. వారం, పది రోజుల తర్వాత జ్వరం, వణుకు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణ సంబంధిత సమస్యల రూపంలో ఇన్ఫెక్షన్ లక్షణాలు బయటపడతాయి. చాలామంది దీనిని సాధారణ జ్వరంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. నల్లి కరిచిన తర్వాత, లక్షణాలు కనిపించడానికి ముందు 6 నుంచి 21 రోజుల వరకు ఇంక్యుబేషన్ కాలం ఉంటుంది. (సగటున 10 నుంచి 12 రోజులు) ఈ సమయంలో, బాక్టీరియా శరీరంలో వృద్ధి చెంది అనారోగ్యానికి గురౌతారు.

అప్రమత్తం కావాలి : తడి నేలలు, పొదలు, తోటలు, పొలాలు, పశువుల పాకలు, వ్యర్థాలు పోగుచేసే ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలి. పూర్తి చేతులున్న చొక్కా, ఫ్యాంట్లు, కాళ్లకు సాక్సులు, బూట్లు ధరించాలి. ఇళ్లల్లో పాత మంచాలు, పరుపులు, దిండ్లలోకి ఈ కీటకాలు చొరబడే అవకాశం ఉన్నందున వాటిని మార్చాలి. లేదంటే శుభ్రం చేశాకే వాడాలి. పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరుబయట ఆటలాడే సమయంలోనూ అప్రమత్తంగా ఉండాలి.

ఎస్కార్, గజ్జల్లో, చంకల్లో, మెడమీద బిళ్లలు కట్టడం (లింఫాడెనోపతి) వంటి లక్షణాలతో ఈ వ్యాధిని నిర్ధారణచేయొచ్చు.

ఎస్కార్ : ఇది నల్లి కరిచిన ప్రదేశంలో ఏర్పడే కర్లి పొలుసుల గాయం. ఇది సాధారణంగా నొప్పిలేకుండా ఉంటుంది. లోపలున్న బ్యాక్టీరియా ప్రవేశించిన ప్రదేశాన్ని గుర్తించేదే 'ఎస్కార్'. వణుకుతో కూడిన అధిక జ్వరం ఉంటుంది.

లింఫాడెనోపతి : ఎస్కార్ ప్రదేశానికి దగ్గరగా ఉన్న కణుపులు ఉబ్బడం సాధారణం.

ఇతర ముఖ్యలక్షణాలు

- తరచుగానూ, ఎక్కువరోజులపాటు జ్వరంగా ఉండటం. బాధించేలా –కండరాల నొప్పులు. మెడపై భాగాల్లోనూ, శరీర అవవయాలపై –మచ్చలతో కూడిన దద్దుర్లు. పొడి దగ్గు, కొన్నిసార్లు న్యుమోనియగా మారుతుంది.
- వికారం, వాంతులు, కడుపు నొప్పి
- మానసిక గందరగోళం
- ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, మెదడుపై ప్రభావం. డిస్సెమినేటెడ్ ఇంట్రా వాస్కులార్ కోయాగ్యులేషన్ (రక్తం చిన్న గడ్డలు ఏర్పడి రక్తస్రావం, అవయవ వైఫల్యం)

చికిత్సలు: సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే ఇబ్బంది ఉండదు. లేకపోతే తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మెదడువాపు, మూత్రపిండాల వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. రక్త, ఇతర వైద్యపరీక్షలు నిర్వహించటం ద్వారా వ్యాధిని గుర్తించొచ్చు. సాధారణ యాంటీబయాటిక్స్‌తోనే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చు.

- సీరోలాజికల్ పరీక్షలు (ఐఎఫ్ఎ ఇమ్యూనోఫ్లోరెసెన్స్ అసయ్) లేదా ఎలీసా వంటి పరీక్షలు నిర్ధారణకు ఉపయోగపడతాయి.

ఎస్కార్‌ను గుర్తించటం : నల్లి కరిచిన చర్మాన్ని పూర్తిగా పరిశీలిస్తారు.

పిసిఆర్ : పాలిమరేస్ చైన్ రియాక్షన్ అనేది రక్తం లేదా కణజాల నమూనాల్లో రోగనిర్ధారణను తెలుపుతుంది.

వెయిల్–ఫెలిక్స్ పరీక్ష అనేది పాతది. తక్కువ నిర్దిష్టమైనది. అందుకు ఆధునిక పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. యాంటీబయాటిక్స్ ద్వారా కోర్సు ప్రకారం చికిత్సలు చేయాల్సివుంటుంది. రోగులు సాధారణంగా 24 నుండి 48 గంటల్లోపు ఉపశమనం పొందుతారు.

–డాక్టర్ యనమదల మురళీకృష్ణ
ప్రముఖ సాంక్రమిత వ్యాధుల నివారణ నిపుణుడు,
కాకినాడ.
సెల్ : 9440677734

ఆంధ్ర ఖాతాలో మరో విజయం

- ఒడిషాపై 66 పరుగులు తేడాతో గెలుపు
- సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ

భువనేశ్వర్: ఒడిషాలోని ఎక్నా స్టేడియంలో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు మరో విజయాన్ని నమోదుచేసుకుంది. ఒడిషాపై ఏకంగా 66 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఆంధ్ర బ్యాటర్లు రికీ బుయ్(47), శ్రీకర్ భరత్(42), అశ్విన్ హెబ్బర్(39) రాణించడంతో ఆంధ్ర జట్టు నిర్ణీత 20ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది.

ఛేదనలో ఒడిషా బ్యాటర్లు సౌరవ్ కుమార్(24), స్వస్తిక్ సమల్(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. ఆంధ్ర బౌలర్లు పృథ్వీరాజ్, సౌరభ్ కుమార్‌కు మూడేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సౌరభ్ కుమార్‌కు దక్కింది.

ఎలైట్ గ్రూప్–ఎలో ఆంధ్ర జట్టు తొలి లీగ్ మ్యాచ్ అస్సాంపై గెలిచి శుభారంభం చేసిన సంగతి తెలిసిందే.

ఉప్పల్‌లో టి20 మ్యాచ్‌లకు ఎంట్రీ ఫ్రీ

హైదరాబాద్, ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీ మ్యాచ్‌లకు ఎంట్రీ ఫ్రీ కల్పించింది. ఎలైట్ గ్రూప్–సి మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తి కాగా.. మరో 10 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌లు చూసేందుకు ప్రేక్షకులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సిఎ) ఫ్రీ ఎంట్రీ కల్పించింది. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు ఉపయోగించుకోవాలని హెచ్‌సిఎ పేర్కొంది. ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. ఉప్పల్‌లో నవంబర్ 30, డిసెంబర్ 2, డిసెంబర్ 4, డిసెంబర్ 6, డిసెంబర్ 8 తేదీల్లో రెండేసి మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుండగా.. రెండో మ్యాచ్ సాయంత్ర 4.30కు మొదలు కానుంది.

ఆయుష్ మాత్ర శతకం భారీ లక్ష్యాన్ని ఛేదించిన ముంబయి

విదర్భపై ముంబయి జట్టు భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఎలైట్ గ్రూప్–ఎలో ముంబయికి చెందిన 18ఏళ్ల ఆయుష్ మాత్రే(110నాటౌట్; 53బంతుల్లో 8ఫోర్లు, 8సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో మెరిసాడు. తొలుత విదర్భ జట్టు 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 192పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ముంబయి జట్టు 17.5ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది.

భారత మహిళలజట్టు శ్రీలంకతో టి20 సిరీస్ ఖరారు

- విశాఖ, తిరువనంతపురంలో ఐదు మ్యాచ్‌లు

ముంబయి: భారత పర్యటనకు శ్రీలంక మహిళలజట్టు రానుంది. ఈ సిరీస్‌లో భాగంగా టీమిండియా తొలిసారిగా శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. షెడ్యూల్ ప్రకారం టీమిండియా జట్టు బంగ్లాదేశ్‌తో డిసెంబర్‌లో మూడు టి20ల సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ.. రెండు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్త పరిస్థితులున్న నేపథ్యంలో ఆ సిరీస్ వాయిదా పడింది. దీంతో భారత జట్టు శ్రీలంకతో ఐదు టి20 సిరీస్‌కు సిద్ధమైంది. ఈ మేరకు బిసిసిఐ షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేసింది. డిసెంబర్ 21న విశాఖ పట్నంలో తొలి టి20, చివరి మ్యాచ్ డిసెంబర్ 30న తిరువనంతపురంలో జరగనుంది. ఈ సిరీస్ టి20 వరల్డ్ కప్ 2026కు సన్నాహకంగా నిలవనుంది. మెగా టోర్నీ ముగిసిన తర్వాత భారతజట్టు ఆస్ట్రేలియా (ఫిబ్రవరి 2026), ఇంగ్లాండ్‌తో (మే 2026) తలపడనుంది.

షెడ్యూల్..

డిసెం. 21(ఆది) : తొలి టి20 (విశాఖ)
23(మంగళ): రెండో టి20 (విశాఖ)
26(శుక్ర) :మూడో టి20 (తిరువనంతపురం)
28(ఆది) : నాల్గో టి20 (తిరువనంతపురం)
30(మంగళ): ఐదో టి20 (తిరువనంతపురం)

ఆయుష్ మాత్రేకు పగ్గాలు

ఆసియాకప్ అండర్–19కు భారత యువజట్టు ప్రకటన

ముంబయి: ఆసియాకప్ అండర్–19కు భారత యువజట్టును భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రకటించింది. యువ ఆటగాడు, చెన్నై సూపర్‌కింగ్‌కు చెందిన ఆయుష్ మాత్రేకు సారథ్య పగ్గాలు అందుకోగా.. 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కింది. బిసిసిఐ ప్రకటించిన 15మంది ఆటగాళ్లతో కూడిన భారతజట్టు తొలి లీగ్ మ్యాచ్‌లోనే పటిష్ట జట్టుతో తలపడనుంది. అండర్–19 ట్రయాంగులర్ సిరీస్ ఫైనల్‌కు చేరిన భారతజట్టు ఆదివారం జరిగే ఫైనల్లో ఆఫ్ఘనిస్తాన్–19తో తలపడ నుంది. ఈ టోర్నీ ముగిసిన తర్వాత భారత యువ జట్టు యుఎఇ వేదికగా జరిగే ఆసియాకప్ అండర్–19 టోర్నీలో ప్రాతినిధ్యం వహించనుంది. యుఎఇ వేదికగా డిసెంబర్ 12 నుంచి 21వరకు ఆసియాకప్ టోర్నీ జరగనుంది. గ్రూప్ లీగ్ తొలి పోరులో భారతజట్టు డిసెంబర్ 14న పాకిస్తాన్‌తో తలపడనుంది.

జట్టు: ఆయుష్ మాత్రే(కెప్టెన్), సూర్యవంశీ, మల్హోత్రా(వైస్ కెప్టెన్), త్రివేది, అభిజ్ఞాన్ కుందు, హర్‌వర్ష్ సింగ్(వికెట్ కీపర్లు), యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, నమన్ పుష్పక్, దీపేశ్, హేనిల్ పటేల్, కిషన్ కుమార్, ఉధవ్ మోహన్, ఆరోన్ జార్జి

కమిన్స్, హేజిల్‌వుడ్‌కు దక్కని చోటు

- యాషెస్ సిరీస్ రెండో టెస్ట్‌కు ఆసీస్ జట్టు ప్రకటన

బ్రిస్బేన్: ఇంగ్లండ్‌తో జరిగే రెండో టెస్ట్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) జట్టును ప్రకటించింది. సిఎ శుక్రవారం ప్రకటించిన 14మందితో కూడిన ఆసీస్ జట్టు స్టార్ పేసర్లు పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కలేదు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల యాషెస్ సిరీస్ తొలి టెస్ట్‌ను కేవలం రెండ్రోజుల్లోనే ముగించడంతో క్రికెట్ ఆస్ట్రేలియా జట్టులో మార్పులపై వెనుకంజ వేసింది. శనివారం నుంచి ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా బోర్డ్ ఎలెవెన్‌తో రెండ్రోజుల స్నేహపూర్వక మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత డిసెంబర్ 4నుంచి ఆస్ట్రేలియా–ఇంగ్లండ్ జట్ల మధ్య బ్రిస్బేన్ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది.

జట్టు: స్టీవ్ స్మిత్(కెప్టెన్), బోలండ్, క్యారీ, డోగెట్, గ్రీన్, హెడ్, ఇంగ్లిస్(వికెట్ కీపర్), ఖవాజా, లబూషేన్, లియాన్, నెసెర్, స్టార్క్, వెథర్లాండ్, వెబ్‌స్టర్.

श्रम एवं रोजगार मंत्रालय
भारत सरकार
MINISTRY OF LABOUR & EMPLOYMENT
GOVERNMENT OF INDIA

కార్మిక చట్టాలు
సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి

"దేశం తన శ్రామిక శక్తి పట్ల గర్వంగా ఉంది. శ్రమేవ్ జయతే!"
-ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ

మోడీ ప్రభుత్వం హామీ
గని కార్మికులందరికీ

- అందరు కార్మికులకు తప్పనిసరి నియామక లేఖ
- ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమం యొక్క ఏకరీతి ప్రమాణాలు
- గని కార్మికులు ఇప్పుడు ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు
- కార్మికులకు తప్పనిసరి ఉచిత వార్షిక ఆరోగ్య తనిఖీ
- ప్రమాద పరిహారం ఇంటి నుండి పని ప్రదేశానికి ప్రయాణాన్ని కూడా కవర్ చేస్తుంది
- మహిళలు ఇప్పుడు సమ్మతి మరియు తగిన భద్రతా చర్యలతో రాత్రి షిఫ్టులలో పనిచేయడానికి అనుమతించబడ్డారు

ఆత్మనిర్భర్ భారత్ కోసం కార్మిక సంస్కరణలు
CBC 23101/13/0009/2526

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68